
ఆంధ్రజ్యోతి
****
ANDHRAJYOTHY
5
నల్లగొండ
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ :18004251442

యాదాద్రి :1800 425 7106

సూర్యాపేట :1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 60

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.130	195	220
సూర్యాపేట	రూ.130	200	210
నల్లగొండ	రూ.125	195	210

ఉష్ణోగ్రత గరిష్ఠం 33.2 । కనిష్ఠం 20.0

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో 19 మంది

- ముగ్గురు అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ
- ముగిసిన నామినేషన్ల ప్రక్రియ
- ఈ నెల 27న పోలింగ్ అధికారుల ఏర్పాట్లు



బరిలో ఉన్న అభ్యర్థులు ..

1.పులి సర్వోత్తమ్ రెడ్డి
2.లింగిడి వెంకటేశ్వర్లు
3.అర్వ స్వాతి
4.అలుగుబెల్లి నర్సిరెడ్డి
5.కంటి సాయన్న
6.పొలిపాక వెంకటస్వామి
7.గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి
8.పన్నాల గోపాల్‌రెడ్డి
9.యేలె చంద్రమోహన్
10.చాలిక చంద్రశేఖర్
11.జంగిటి కైలాసం
12.జె.శంకర్
13.తలకోల పురుషోత్తంరెడ్డి
14.తాటికొండ వెంకటరాజయ్య
15.దామెర బాబురావు
16.పింగిలి శ్రీపాల్‌రెడ్డి
17.పూల రవీందర్
18.బంక రాజు
19.యస్.సుందర్‌రాజ్

నల్లగొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వరంగల్-ఖమ్మం -నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించి గురువారం నామినేషన్ల ఉపసంహరణ ముగిసింది. మొత్తం 22 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోగా 19 మంది బరిలో నిలిచారు. ఈ నెల 2వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా, గురువారంతో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 12 జిల్లాలు ఉన్నాయి. ఉపాధ్యాయ నియోజకవర్గంలో మొత్తం 24,905మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో మొత్తం 191 మండలాలు ఉండగా, అధికారులు 200 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఈనెల 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. అందుకు అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి 3న నల్లగొండ జిల్లా కేంద్రంలో ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు.

నామినేషన్లను ఉపసంహరించుకున్నది వీరే..

1.గంగిడి కోటిరెడ్డి
2.కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి
3.బండ నాగరాజు

ఉత్కంఠ పోరే..

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సీటు దక్కించుకోవడమే లక్ష్యంగా ఉపాధ్యాయ సంఘాలు హోరాహోరీగా

మిగతా 7వ పేజీలో...

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి



సమావేశంలో మాట్లాడుతున్న నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, చిత్రంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్, ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అనంతరం బరిలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లతో కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అభ్యర్థులు పాఠశాల సమయాల్లో ప్రచారం చేయడం నిషిద్ధమని, ఇతర ప్రచార అనుమతుల కోసం నియోజకవర్గం పరిధిలో ఉండే ఆయా జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించిన అనుమతులను నల్లగొండ ఆర్వో వద్ద తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వాహనాలు, ర్యాలీలకు సంబంధించిన అనుమతులు ఆయా జిల్లాల్లో తీసుకోవాలని సూచించారు. పోలింగ్ ఏజెంట్ల నియామకం, కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు సమర్పించాలని, గుర్తింపు కార్డులకు ఫొటోలను వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ నెల 10న ప్రచురించిన ఓటరు జాబితా ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లు 25,797 మంది ఉన్నారని తెలిపారు. నల్లగొండ సమీపంలోని ఆర్జాలబావి వద్ద ఉన్న గోదాంలో స్ట్రాంగ్ రూమ్‌తో పాటు, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికకు పటిష్ఠ బందోబస్తు

ఎమ్మెల్సీ ఎన్నికకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. అభ్యర్థులు ర్యాలీలు, సమావేశాలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. అలాగే ప్రచార వాహనాలకు సైతం అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల ఏజెంట్లుగా ఎలాంటి నేరచరిత లేని వారిని ఎంపిక చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు వారి వద్ద ఉన్న లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేయాలని, ఎన్నికల నిబంధనల ప్రకారం ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు లౌడ్ స్పీకర్లకు అనుమతి ఉంటుందన్నారు. కౌంటింగ్ సందర్భంగా మూడంచెల భద్రత ఉంటుందని, సీసీ టీవీ కెమెరాల నిఘాలో కౌంటింగ్‌ను పర్యవేక్షిస్తామన్నారు. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ మాట్లాడుతూ, కరపత్రాలు, వాటి నియమ నిబంధనలు, అలాగే మీడియా సర్టిఫికేషన్ కమిటీ ద్వారా తీసుకునే అనుమతులను వివరించారు. ప్రతి అభ్యర్థి ఎన్నికల నియమాలని తప్పకుండా పాటించాలని, లేదంటే చర్యలుంటాయని తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా 25 టేబుళ్ల ఏర్పాటు చేస్తామని, ప్రతి అభ్యర్థి ఒక ఏజెంట్‌ను ఒక టేబుల్‌కు నియమించుకోవాలని సూచించారు.



ప్రేమంటే.. ఏమిటంటే

ప్రేమ.. ఈ అనుభూతి ప్రతి ఒక్కరి జీవితంలో ఏదో సమయంలో మధురమైన జ్ఞాపకాలను అందించే ఉంటుంది. ప్రేమలో మునిగితే ఆకలి, నిద్దుర, మరే ఇతర విషయాలపై ధ్యాస కూడా పెట్టలేని జంటలు, వారి ప్రపంచంలో వారే ఊగిసలాడుతుంటారు. తొలి చూపులోనే మనసులు కలిసి, ఒకరికొకరు విడిచి ఉండలేని ఊహల్లో ప్రేమ పక్షులు విహరిస్తూ.. పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్న వారు కొందరైతే.. వారిని ఎదురించి ఒక్కటైన వారు మరికొందరు. ఉదయం గుడ్‌మార్నింగ్ నుంచి రాత్రి గుడ్‌నైట్ వరకు విషెస్ చెప్పుకుంటూ రోజులను క్షణాల్లాగా గడిపేస్తోంది నేటి యువత. తను ప్రేమించిన వారి కోసం ఎంత వరకైనా వెళ్లేందుకు సిద్ధమవుతున్న జంటలు ప్రాణాలు తీసుకోవడానికైనా, ప్రాణాలు తీయడానికి వెనుకాడడం లేదు. దీంతో కొందరి జీవితాల్లో ప్రేమ ఓ విషాదగీతంలా ముగుస్తోంది. అయితే జిల్లాలో పలువురు ప్రజాప్రతినిధులు ప్రేమ వివాహాలు చేసుకున్నారు. నేడు ప్రేమికుల దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' వారిని పలుకరించగా పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు..

6

పసిడి ధర పరుగు

- తులం బంగారం ధర రూ.88వేలకు పైనే

బంగారం ధరలు భగభగమంటున్నాయి. రోజు రోజుకూ పెరుగుతున్న పసిడి ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏదైనా కార్యాలకు బంగారు ఆభరణాలు చేయించుకోలేని పరిస్థితి నెలకొంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పెద్ద ఎత్తున ఆటుపోట్లు చోటు చేసుకున్నాయి. షేర్ మార్కెట్‌లో ఎత్తుపల్లాలు, క్రూడాయిల్ ధరలు పెరగడం, డాలర్ రేటు పెరగడంతో విదేశాల నుంచి బంగారం దిగుమతులు తగ్గిపోయాయి. దీంతో బంగారం ధరలు అమాంతం పెరిగాయి.

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట కలెక్టరేట్, మోత్కూరు)

రెండు, మూడు నెలల క్రితం 24క్యారెట్ల తులం బంగారం రూ.70వేల నుంచి రూ.75వేల ధర పలికింది. ప్రస్తుతం రెండు రోజులుగా ధరల్లో వ్యత్యాసాలు కనబడుతున్నాయి. తులం బంగారం ధర రూ. 88,500గా విక్రయాలు జరుగుతున్నాయి. అసలే ఫిబ్రవరి నెల నుంచి మంచి ముహూర్తాలు ఉండడంతో ఎక్కువగా శుభకార్యాలు జరుగుతున్నాయి. శుభకార్యాలు నిర్వహించుకునే వారికి పెరిగిన బంగారం ధరలు అదనపు ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. గతంలో సామాన్యులు బంగారాన్ని పెద్దగా కొనుగోలు చేయలేకున్నా ప్రస్తుతం ధనవంతులు కూడా బంగారాన్ని కొనలేని పరిస్థితి నెలకొంది. ఆరు నెలల క్రితం తులం బంగారం ధర రూ.60వేల నుంచి రూ.65వేలు ఉండగా వారం క్రితం రూ.80వేలకు చేరింది. ఆ తర్వాత రెండు రోజుల్లో తులం బంగారం ధర రూ.85వేల నుంచి ప్రస్తుతం రూ.88వేలకు పైకి చేరింది. బంగారం ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

తులం బంగారం ధర రూ.88,500

ప్రస్తుతం తులం బంగారం ధర రూ.88,500కు చేరింది. మూడు నెలల క్రితం తులం బంగారం ధర రూ.70వేల నుండి రూ. 75వేల వరకు ఉంది. ఈ మధ్యలోనే తులం బంగారానికి రూ.15వేలకు పైగా పెరిగింది. గతంలో ఎన్నడూ ఇంతపెద్ద మొత్తంలో బంగారం ధరలు పెరగలేదు.





పెళ్లిళ్ల సీజన్ కావడంతో..

వివాహాది శుభకార్యాలు ప్రారంభంకావడంతో బంగారం ధరలు పెరుగుతుండడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. బంగారంతోపాటు వెండి ధరలూ పెరుగుతున్నాయి. గత నవంబరులో కిలో వెండి రూ.94,700, డిసెంబరులో 95,500, జనవరిలో 96,700 ఉండగా ఈ నెల 13న రూ.99,500 లకు చేరింది. ఇలా వెండి, బంగారం ధరలు విపరీతంగా పెరుగుతుండటంతో పేద, మధ్య తరగతి కటుంబాల వారు ఆడ పిల్లల పెళ్ళిళ్లు చేయడానికి నానా తంటాలు పడుతున్నారు. కనీసం పుస్తెల తాడు చేయించాలన్నా రెండు తులాలు (20గ్రాములు) బంగారం అవసరమవుతుంది. తరుగు..

(మిగతా 7వ పేజీలో..)

తగ్గిన విక్రయాలు

పెరిగిన బంగారం ధరలతో విక్రయాలు తగ్గాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 1000కి పైగా జ్యూవెలరీ దుకాణాలు ఉన్నాయి. ఈ దుకాణాల్లో ప్రతీ రోజు సుమారు 15కిలోలకు పైగా బంగారం విక్రయాలు జరుగుతుంటాయి. పెరిగిన ధరల కారణంగా విక్రయాలు సగానికి పడిపోయాయి. దీంతో బంగారాన్ని వ్యాపారులు కూడా నిల్వ ఉంచడంలేదు. వినియోగదారుల ఆర్డర్ల మేరకు మాత్రమే వ్యాపారులు అప్పటికప్పుడు బంగారాన్ని కొనుగోలు చేసి ఆభరణాలు చేయిస్తున్నారు. పసిడి మార్కెట్‌లో ఒక్కొక్కసారి ధరలు తగ్గడం, పెరగడం జరుగుతుంటాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు ముందస్తుగా కొనుగోలు చేయడంలేదు.



బంగారం కొనలేకపోతున్నాం



మాది రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం. మాకు వ్యవసాయ భూమిలేదు. నేను, నాభర్త కూలిపనులకు వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. మాకు ఒక కుమారుడు, ఒక కుమార్తె. కుమార్తె వివాహం నిశ్చయమైంది. త్వరలోనే వివాహం చేయాలి. బంగారం ధర చూస్తే చుక్కలనంటుతోంది. అమ్మాయిని ఉత్త చేతులతో పంపలేక కనీసం పుస్తెల తాడు అయినా చేయిద్దామంటే సుమారు రూ.రెండు లక్షలు అవుతుందంటున్నారు. అమ్మాయిని బోసిమెడతో పంపలేను, బంగారం కొనేంత ఆర్థిక స్థోమత లేదు. ఏం చేయాలో పాలుపోవడంలేదు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మీ పథకంలో రూ.1,00,116తోపాటు తులం బంగారం ఇచ్చి మాలాంటి పేద కుటుంబాలను ఆదుకోవాలి.

బుషిపాక లావణ్య, వ్యవసాయ కూలి, పనకబండ, మోత్కూరు మండలం



డబుల్ బెడ్‌రూంల స్వాధీనానికి వచ్చిన లబ్ధిదారులు

డబుల్ బెడ్‌రూంల స్వాధీనానికి యత్నం

- తహసీల్దార్, పోలీసుల హామీతో విరమణ

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) 13: లాటరీ విధానంలో ఎంపికైన లబ్ధిదారులు డబుల్‌బెడ్‌రూం ఇళ్లను స్వాధీనం చేసుకునేందుకు గురువారం యత్నించారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇవ్వలేమని, కోడ్ ముగిశాక కేటాయిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో వారు స్వాధీన యత్నాన్ని విరమించారు. నల్లగొండ పట్టణం కలెక్టరేట్ వెనుక డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించిన అధికారులు వాటికి లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేశారు. అయినా లబ్ధిదారులకు ఆ ఇళ్లను స్వాధీనపరచలేదు. దీంతో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని లబ్ధిదారులు సుమారు 200 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను స్వాధీనం చేసుకునేందుకు యత్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు, తహసీల్దార్ పి.శ్రీనివాస్ అక్కడికి చేరుకొని లబ్ధిదారులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని, ఈ నేపథ్యంలో ఇళ్ల కేటాయిస్తూ ప్రొసీడింగ్స్ ఇవ్వలేమని, ఎన్నికలు ముగిశాక మార్చి 10వ తేదీ తరువాత ఇస్తామని హామీ ఇచ్చారు. మార్చి నాటికి ప్రొసీడింగ్స్ ఇవ్వకుంటే తహసీల్దార్ కార్యాలయం ఎదుట లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా చేస్తామని డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పోరాట సాధన కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ హెచ్చరించారు. తహసీల్దార్ హామీ మేరకు లబ్ధిదారులు ఇళ్ల స్వాధీన యత్నాన్ని విరమించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎండి.సలీం, సత్తయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

తలుపులు మూసేశారేంటి?

డిండి పీహెచ్‌సీ సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం



డిండి ప్రాథమిక వైద్యశాల ఏఎన్ఎంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

డిండి, దేవరకొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రోగులకు అందుబాటులో ఉండి 24 గంటలు వైద్య సేవలు అందించాల్సిన ఆస్పత్రి తలుపులు మూసేశారేంటి అని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రాత్రి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలను ఆమె తనిఖీ చేశారు. 24 గంటలు వైద్యసేవలు అందించాల్సిన ఆస్పత్రి మూసి ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ గదికి తాళం వేసి ఉండడంతో తెరిపించారు. తనిఖీ సమయంలో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో నైట్ డ్యూటీ ఏఎన్ఎంను పిలిపించారు. ఏఎన్ఎం, నైట్ వాచ్‌మెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నైట్ వాచ్‌మెన్‌ను విధుల నుంచి తొలగించడంతోపాటు, సిబ్బందికి మెమోలు జారీచేశారు.

అనంతరం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఐదో తరగతి బాలికలకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. కొందరు విద్యార్థులు ఇంగ్లీష్ పదాలు తప్పుగా రాసినా, వారు ప్రయత్నించేందుకు ముందుకు వచ్చారని అందరినీ ఉత్సాహపరిచారు. పిల్లలపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, చదువులో రాణించాలని సూచించారు. చదువుకుంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. పాముకాటుకు గురైన విద్యార్థి వివరాలు ప్రిన్సిపాల్‌ను అడగ్గా, ఏదో కీటకం కుట్టినట్టు డాక్టర్లు నిర్ధారించారని, అది పాముకాటు కాదని ఆయన వివరించారు. గురుకుల పాఠశాలలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని, మురుగునీరు బయటికి వెళ్లకుండా నిల్వ ఉంటోందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి ఉన్నారు.

అదేవిధంగా దేవరకొండ ప్రాంతీయ ఆస్పత్రిని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆ సమయంలో డ్యూటీ డాక్టర్లు అందుబాటులో ఉండగా, అక్కడే రోగులతో మాట్లాడి వారి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ రవిప్రకాష్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి ఉన్నారు.

మొక్కలు ఎండిపోకుండా చూడాలి

డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వేసవి కాలంలో నర్సరీల్లో నాటిన మొక్కలు ఎండిపోకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు నీటిని అందించాలని డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నర్సరీని ఆయన తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వేసవిలో నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అందుకు గ్రీన్ నెట్ ఏర్పాటు చేయాలని, ఎండిన మొక్కలను తొలగించి తిరిగి విత్తనాలను నాటి అవి పెరిగేలా చూడాలని సూచించారు. నర్సరీలో మొక్కలు ఎండిపోతే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట ఏపీవో శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఖాసీం, తదితరులు ఉన్నారు.



మాడ్గులపల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి

మూసీ రెండో విడత

నీటి విడుదల నిలిపివేత

- 23 నుంచి ఆయకట్టుకు మూడో విడత •7లో..

పాతగుట్టలో

బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి

స్వయంభువులకు అష్టోత్తర శతఘటాభిషేకం



పాతగుట్ట ఆలయంలో మహాకుంభ కలశాన్ని తీసుకువస్తున్న ప్రధానార్చకుడు లక్ష్మీనరసింహాచార్యులు •7లో..

అప్పులు తీర్చేందుకు

ఆప్తురాలి హత్య

చోరీ చేసిన సొత్తుతో ఈఎంఐ చెల్లింపు •7లో..

ప్రేమంటే ఏమిటంటే...

ప్రేమంటే ఏమిటంటే.. నిను ప్రేమించినాక తెలిసే.. మనసంటే ఏమిటంటే అది నీకివ్వగానే తెలిసే అని మొదట్లో పాడుకునే వారు.. పెళ్లి తర్వాత అసలు ప్రేమ తెలుస్తుందంటున్నారు. జీవితం ఊహించినంత తేలిగ్గా ఉండదని, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ జీవిత సముద్రాన్ని ఎదురీదాల్సి ఉంటుందంటున్నారు. దేశాలు, సాంప్రదాయాలు, కట్టుబాట్లు ఇలా ఎన్నో విభిన్నమైన పరిస్థితుల మధ్య ఒక్కటైన జంటలకు ఇబ్బందులు ఇంకాస్త ఎక్కువే. అయినా ఎన్ని ఉపద్రవాలు వచ్చినా.. ఆ ప్రేమ తమ బంధానికి ఆలంబనగా ఉండాలని, అదే తమను నడిపిస్తుందంటున్నారు ప్రేమ పెళ్లి చేసుకున్న కొందరు.

● ప్రేమ పెళ్లి చేసుకున్న ఉమ్మడి జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలు, తాజా మాజీ ఎమ్మెల్యే, అధికారులు

● కష్ట,సుఖాలు పంచుకుంటున్నాం


ఎమ్మెల్యే బాలునాయక్, జ్యోతి దంపతులు

కలిసి చదువుకున్నాం, ప్రేమ పెళ్లి చేసుకున్నాం, ఇప్పుడు కష్టసుఖాలను పంచుకుంటున్నామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, జ్యోతి దంపతులు తెలిపారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా బాలునాయక్ ప్రేమ మీద తన అభిప్రాయాన్ని తెలిపారు. నాకు విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు ఉండేవి. అందరితో కలివిడిగా ఉంటూ నవ్వుతూ ఉంటాను. ఇంటర్‌లో ఎన్‌ఎస్‌యూఐ నాయకుడిగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడేవాడిని. ఈ క్రమంలో 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు నాతో పాటు చదివిన జ్యోతితో పరిచయం కాస్తా ప్రేమగా మారింది. 1991లో డిగ్రీలో పెద్దల అంగీకారం మేరకు వివాహం చేసుకున్నాం. మాకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు కాగా కుమార్తెల వివాహాల య్యాయి. కుమారుడు ఉన్నత చదువులు చదువుతున్నాడు. రాజకీయ నాయకుడిగా, ఎమ్మెల్యేగా నేనెంత బిజీగా ఉన్నా నా భార్య జ్యోతి నాకు అన్ని విషయాల్లో సహకరిస్తుంటుంది. కష్టసుఖాలను పాలుపంచుకుంటుంది. కుటుంబ బాధ్యతలు, ఇంటికి వచ్చే అతిథులకు మర్యాదలకు లోటురాకుండా ఆమె చూసుకుంటోంది. ఎన్నికల సమయంలో నా గెలుపు కోసం ప్రచారం చేసేది. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటూ కలిసి మెలిసి ఉంటున్నామని బాలునాయక్ తెలిపారు.

(ఆంధ్రజ్యోతి-దేవరకొండ)

● ప్రేమంటే ఇద్దరి ఇష్టాల కలయిక


ఎమ్మెల్యే వేముల వీరేశం-పుష్ప దంపతులు

మా దృష్టిలో ప్రేమ అంటే రెండు మనసులని కాదు..ఇద్దరి ఇష్టాల కలయిక అంటున్నారు...నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు. కులాంతర వివాహం చేసుకున్న తమది ప్రేమ వివాహమనుకుంటారు చాలా మంది కానీ మాది ఇష్టపడి చేసుకున్న పెండ్లి. ఫిబ్రవరి 14 ప్రేమికుల దినోత్సవం సందర్భంగా వారిద్దరిని 'ఆంధ్రజ్యోతి' పలకరించింది. మా ఇద్దరినీ ప్రేమ కలిపిందనే దానికంటే ఇద్దరి భావజాలాలు కలిపాయంటేనే సరిపోతుంది. అరుణోదయ కళాకారురాలిగా నేను, జనశక్తి పార్టీలో వీరేశం పనిచేస్తున్నపుడు ఇద్దరి భావజాలాలు ఒక్కటయ్యాయి. పైగా అప్పట్లో అరుణోదయ కళాకారుల్లో పెండ్లి కాని యువతిని నేనొక్కదానినే ఉన్నా. వీరేశంను నేను పెండ్లి చేసుకుంటానంటే మా పెద్దలు అంగీకరించలేదు అలాగనీ అభ్యంతరమూ చెప్పలేదు. కానీ జనశక్తి పార్టీ అనుమతితో పెండ్లి చేసుకున్నాం. 6 నెలల పాటు మా ఇద్దరనీ పార్టీ పరీక్షించి పెండ్లికి ఒప్పుకుంది. ప్రేమకు మతం...కులం...రంగు పూయవద్దన్నారు. ప్రేమకు నిర్వచనం లేదని ప్రేమ అనే పదం ప్రేమికుల కోసమేనన్నట్టు నిర్వచించడమనేది మా దృష్టిలో సరికాదంటున్నారు వీరేశం పుష్ప దంపతులు. అలాగైతే బిడ్డపై తల్లిప్రేమను ఎలా నిర్వచించాలో చెప్పాలంటున్నారు. ప్రస్తుత కాలంలో ప్రేమ పెళ్లిల్లు కొన్ని ఏళ్లకే విషాదాంతమవుతున్నాయి. పెద్దలు కుదుర్చిన జంటలో కూడా కొందరు బాధ్యత మరిచి సంసారాన్ని పాడు చేసుకుంటున్నారు. అందుకే ప్రేమ అంటే ఇద్దరి ఇష్టాల కలయికగా ఉండాలి. భార్యభర్తల్లో ఒకరిపట్ల ఒకరికి...నమ్మకం విశ్వాసం...అభిప్రాయాలను పరస్పరం గౌరవించే గుణముంటే అవి ప్రేమ జంటలైనా...పెద్దలు కుదిర్చిన జంటలైనా కడవరకూ సుఖంగా ఉంటాయి. నేటి ప్రేమలు రేపటి విషాదాంతాలు కావద్దని ఆకాంక్షిస్తున్నాం.

(ఆంధ్రజ్యోతి-నార్కట్‌పల్లి)

● పరిపక్వమైన ప్రేమ ఫలిస్తుంది


తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్, కమల

ఆకర్షణతో కలిగే ప్రేమ మంచి ఫలితాలు ఇవ్వదు, పరిపక్వతతో కూడిన ప్రేమ మంచి ఫలితాన్ని ఇస్తుందని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. ప్రేమ వివాహం చేసుకున్న ఆయన్ను ప్రేమికుల రోజును పురస్కరించుకుని 'ఆంధ్రజ్యోతి' పలకరించగా తన ప్రేమ వివాహ విశేషాలు వెల్లడించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూనే ఉస్మానియా యూనివర్సిటీలో జర్నలిజంలో పీహెచ్‌డీ చేశా.అదేసమయంలో కమల ఆంధ్ర మహిళా సభ మహిళా కళాశాలలో ఎల్‌ఎల్‌బీ చేస్తున్నారు. ఉద్యమ సమయంలో 2009-10లో నా స్నేహితుడి ద్వారా ఆమె పరిచయమైంది. ఆ పరిచయం క్రమేణ ప్రేమగా మారింది. నాలుగేళ్ల ప్రేమించుకుంటూ పరస్పరం ఒకరినొకరం అర్థం చేసుకున్నాం. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం, అనంతరం తొలి ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాకు తుంగతుర్తి టీఆర్ఎస్ టికెట్ ఇవ్వడంతో, ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందా. ఎమ్మెల్యేగా గెలిచాక కూడా మా ప్రేమ కొనసాగింది. మా ప్రేమను తల్లిదండ్రులకు చెప్పి పెద్దలను ఒప్పించే వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నాం. బీఆర్ఎస్ నేతలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సోమభరత్‌కుమార్, ఒంటెద్దు నర్సింహారెడ్డి నా పక్షాన కమల తల్లిదండ్రులను కలిసి మాట్లాడారు. కమల తల్లిదండ్రులు కూడా మా ఇంటికి వచ్చి మా అమ్మానాన్నలతో మాట్లాడారు. ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో 2014 ఆగస్టులో మా వివాహం జరిగింది. మా దాంపత్య జీవితం అన్యోన్యంగా సాగుతోంది. రాజకీయాల్లో తిరుగుతూ నేను కుటుంబానికి తగిన సమయం ఇవ్వలేకపోయినా నా సతీమణి నన్ను అర్థం చేసుకున్నారు గాని ఏనాడూ నన్ను విసిగించలేదు. 2023 ఎన్నికల్లో ఓడిపోయినా ఆమె కుంగిపోకుండా నాకు మద్దతుగానే నిలిచింది. మాకు ఇద్దరు కుమారులు. ప్రేమికులకు మా సలహా ఏంటంటే పెరిగిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆకర్షణ, కల్లబొల్లి మాటల మాయలో పడి అదే ప్రేమ అని భ్రమించవద్దు. కుల, మతాల పట్టింపులు ఉండొద్దుగాని ఎదుటి వారి సమర్థతను అర్థం చేసుకుని, పరిపక్వతతో ప్రేమించుకోవాలి. అప్పుడే కలతలు రాకుండా జీవనం సాగించగలుగుతారు. ప్రేమికులు కొంత ఆలస్యమైనా సరే తమ తల్లిదండ్రులను ఒప్పించే పెళ్లి చేసుకోవడం మంచింది.

(ఆంధ్రజ్యోతి-మోత్కూరు)

● మిర్యాలగూడ 'వాలెంటైన్'

(ఆంధ్రజ్యోతి - మిర్యాలగూడ టౌన్)

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన సీనియర్ సిటిజన్ పేరు పల్లి వాలెంటైన్. ఏడు పదుల వయసున్న వాలెంటైన్ స్థానిక రాజీవ్ (కాంగ్రెస్ పార్టీ కార్యాలయం) భవన్‌లో అటెండర్‌గా పనిచేస్తున్నారు. ఆర్టీసీ కండక్టర్‌గా మూడు దశాబ్దాల పాటు పనిచేసిన వాలెంటైన్ 1954 జూన్ 20న జన్మించారు. రోమన్ క్యాథలిక్ మూలాలకు చెందిన వాలెంటైన్‌కు జ్ఞానస్థానంగా పిలిచే కేథలిక్ చర్చిలో నామకరణం చేశారట. మత ప్రచారానికై ఇటలీ, జర్మనీ తదితర దేశాల నుంచి వచ్చిన క్రైస్తవ పెద్దలు 'వాలెంటైన్' అని పేరు పెట్టినట్లు పేర్కొన్నాడు.

ప్రత్యేకంగా అనిపించదు- వాలెంటైన్



వాలెంటైన్ అని పిలిచే వారే కాస్త పరేషాన్ అవుతారు. అలా పిలిస్తే నాకేమీ ప్రత్యేకంగా అనిపించదు. వీరత్వం, ప్రేమ, ఆప్యాయతలకు గుర్తుగా నాకు వాలెంటైన్ అని పేరు పెట్టినట్లు నా తల్లిదండ్రులు చెప్పేవారు. ప్రతీ ఏటా వాలెంటైన్స్ డేను కొందరు ఉత్సాహంగా జరుపుకుంటుంటారు. జూన్ 20వ తేదీ నా పుట్టిన రోజు . ఆ రోజును ప్రపంచ శరణార్థుల దినోత్సవంగా జరపుకుంటారు. రాజకీయ దిగ్గజాలు, మన జిల్లా మంత్రులు జానా, ఉత్తమ్‌లు పుట్టింది కూడా జూన్ 20వ తేదీనే.



మనం వెతికితే దొరికేది, మనల్ని వెతుక్కుంటూ వచ్చేదే నిజమైన ప్రేమ

● మానసిక పరిణతి, ఆర్థికంగా ఎదిగితేనే భవిష్యత్


యాదగిరిగుట్ట సీఐ రమేష్, శృతి దంపతులు, పిల్లలు

ప్రేమ పెళ్లిళ్ల మానసిక పరిణతి, ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబాలు సాఫీగా సాగుతాయని యాదగిరిగుట్ట సీఐ మేకల రమేష్, శృతి దంపతులు అన్నారు. ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ప్రేమ పెళ్లిళ్లపై స్పందించారు. నాది సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం. కరీంనగర్ మంథనికి చెందిన గుమ్మడి శృతితో హైదరాబాద్‌లో 2008లో గ్రూప్‌వన్ పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో పరిచయం ఏర్పడింది. 2009లో ఇద్దరం ఎస్ఐ పోస్టులకు ఎంపికై పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతూ ప్రేమలో పడ్డాం. ఇద్దరం ప్రభుత్వ ఉద్యోగులం కావడంతో భవిష్యత్‌లో ఇబ్బందులు ఉండవని భావించిన మా తల్లిదండ్రులు ప్రేమ పెళ్లికి అంగీకరించారు. 2013లో కరీంనగర్ జిల్లా మంథనిలో వివాహమైంది. శృతి ఉన్నత చదువులతో ప్రస్తుతం మల్కాజ్‌గిరి ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తోంది. పదోన్నతిపై యాదగిరిగుట్ట సీఐగా నేను పనిచేస్తున్నా. ప్రస్తుతం మాకు ఇద్దరు పాపలు. ఉద్యోగాలు లేకుండా, ఆర్థికంగా ఎదుగకుండా, పెద్దల అంగీకారం లేకుండా ప్రేమ వివాహాలు చేసుకుంటే అనేక కష్టాలు ఎదుర్కొనే పరిస్థితులు ఎదుర్కోవాల్సి ఉంటుంది.

(ఆంధ్రజ్యోతి-యాదగిరిగుట్ట రూరల్)

● నన్నే కాదు, నా కుటుంబాన్నీ ప్రేమించింది


పజ్జూరు గోపీనాథ్‌రెడ్డి, చిట్యాల మండలం తాళ్లవెల్లంల

అమెరికాలో చదువుకునే సమయంలో 2012లో ఇరాన్ దేశానికి చెందిన హోమతో పరిచయం ప్రేమగా మారింది. మొదట మా ఇంట్లో వాళ్లు పెళ్లికి వద్దన్నా, అమెరికా వచ్చాక హోమతో మాట్లాడాక ఒప్పుకున్నారు. నాతో పాటు నా కుటుంబాన్ని హోమ ఎంతో ప్రేమించింది. వారి సోదరులూ ఒప్పుకున్నారు. వారి సంప్రదాయం ప్రకారం తండ్రి అనుమతి తప్పనిసరి. అయితే వారు కూడా నాతో మాట్లాడాక సరేనన్నారు. మా కుటుంబం కోసం ప్రత్యేకంగా తెలుగు నేర్చుకుంది. అమెరికాలో ఉన్న చిన్మయి మిషన్‌లో చిన్నారులతో కలిసి పెద్ద బాలశిక్ష చదివింది. 2015 ఆగస్టులో అమెరికాలో వారి సంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నాం. తిరిగి అక్టోబరులో స్వదేశానికి వచ్చి కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్నాం. మాకు కూతురు, కుమారుడు ఉన్నారు.

(ఆంధ్రజ్యోతి-చిట్యాల రూరల్)


● నేరుగా అమ్మ వద్దనే పెళ్లి ప్రస్తావన


శ్రీలక్ష్మీ లక్ష్మీకాంతరావు దంపతులు, ఇద్దరు కుమారులు

హైదరాబాద్ పోలీస్ అకాడమీలో 1996లో శిక్షణ సమయంలో సీవీ లక్ష్మీకాంతరావుతో పరిచయమైంది. మాది నల్లగొండ జిల్లా చిట్యాల. శిక్షణపూర్తయ్యాక 1999లో నేనంటే ఇష్టమని సీవీ లక్ష్మీకాంతరావు చిట్యాలలో ఉన్న మా అమ్మ వద్దకు వచ్చి పెళ్లి ప్రస్తావన తెచ్చారు. అందుకు మా అమ్మ ఒప్పుకోలేదు. కులాలు వేరుకావడంతో ఇబ్బందులొస్తాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. లక్ష్మీకాంతరావు కుటుంబం గురించి మా పెద్దక్క అమ్మకు నచ్చజెప్పడంతో పెళ్లికి సరేనంది. ఇరుకుటుంబాల అంగీకారంతో 2000లో వివాహమైంది. మాకు సిదార్థ, రాహుల్ ఇద్దరు కుమారులు. ప్రస్తుతం నేను అంబర్‌పేట పీటీసీలో డీస్పీగా చేస్తున్నా. సీవీ లక్ష్మీకాంతరావు అదనపు ఎస్పీగా చేస్తున్నారు. 25ఏళ్ళుగా ఆనందమయమైన జీవితాన్ని గడుపుతున్నాం..

(ఆంధ్రజ్యోతి-చిట్యాలరూరల్)

● లాక్‌డౌన్ కలిపింది ఇద్దరినీ


కందిమల్ల రాజీవ్‌రెడ్డి, లారెన్ ఫిషర్

న్యూజిలాండ్‌లో 2015లో ఓ రెస్టారెంట్‌లో ఎగ్జిక్యూటివ్ చెఫ్‌గా చేస్తున్న సమయంలో లండన్‌లోని మాంచెస్టర్‌కు చెందిన పోలీస్‌శాఖలో ఉద్యోగం చేసే లారెన్ ఫిషర్‌తో పరిచయమైంది. 2020లో న్యూజిలాండ్‌లోని వాళ్ల పెద్దమ్మ ఇంటికి లారెన్ ఫిషర్ వచ్చింది. అదే సమయంలో కరోనా వైరస్ వల్ల లాక్‌డౌన్‌తో లారెన్ ఫిషర్ అక్కడే ఉండిపోయింది. నేను పనిచేసే రెస్టారెంట్‌లో స్థానిక వినియోగదారులకు సేవలందించేందుకు ఫేస్‌బుక్‌లో ప్రకటన ఇవ్వగా అందుకు లారెన్ ఫిషర్ ముందుకు వచ్చింది. అక్కడ మా పరిచయం ఏర్పడి కొన్నాళ్లకు ప్రేమగా మారింది. కొన్నాళ్లకు లండన్‌లో చేసే ఉద్యోగానికి రాజీనామా చేసి న్యూజిలాండ్‌లో స్థిరపడింది. 2024 ఫిబ్రవరి 6న ప్రేమ విషయాన్ని తల్లిదండ్రులతో చెప్పగా సందేహించారు. నా వద్దకు వచ్చిన సమయంలో లారెన్ ఫిషర్‌ను పరిచయం చేశా. ఆ తరువాత పెళ్లికి అంగీకరించారు. లారెన్ పెద్దమ్మ, తల్లిదండ్రులు కూడా మా వివరాలు తెలుసుకుని సరేనన్నారు. ఇరుకుటుంబాలు పరిచయం, సంప్రదింపుల తరువాత స్వదేశానికి వచ్చి లారెన్ కుటుంబసభ్యులతో హైదరాబాద్‌లో హిందూ సంప్రదాయం ప్రకారం ఈ నెల 2వ తేదీన వివాహం చేసుకున్నాం. ఇరుకుటుంబాలు సంతోషంగా ఉన్నాం.

(ఆంధ్రజ్యోతి-చిట్యాలరూరల్)

ప్రేమికులకు బాసటగా..

● ప్రేమ పెళ్లిల్లు చేయిస్తున్న వేనేపల్లి పాండురంగారావు

(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ)

తాను బ్రహ్మచారిగా ఉంటూ తన రక్షణ కోరి వచ్చిన ప్రేమజంటలకు వివాహాలు జరిపిస్తున్నారు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఆలగడపకు చెందిన వేనేపల్లి పాండురంగారావు. ఆయన చేయించిన పెళ్లిళ్ల సుమారు నాలుగు వేలకు పైగానే ఉంటాయి. ప్రేమికుల ఊరు, పేరు విచారించి వయస్సు తెలుసుకుని మేజర్లుగా నిర్ధారించుకున్నాక ప్రేమికుల తల్లిదండ్రులకు సమాచారం ఇస్తారు. నచ్చజెప్పే ప్రయత్నం చేసి, కాని పక్షంలో దండల పెళ్లి జరిపి, అనంతరం రిజిస్టర్ మ్యారేజీ చేయిస్తారు. సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారమిచ్చి రక్షణ కల్పిస్తారు. కులాంతర, మతాంతర ప్రేమ వివాహాలెన్నో ఆయన చేశారు. ఇరువురి పరస్పర అంగీకారానికి తాను సమన్వయకర్తను మాత్రమే అంటాడు. ఇరువురు ఇష్టపడి పెళ్లికి అంగీకరిస్తున్నట్లు ప్రమాణం చేయించి అంగీకార పత్రాలపై అందరి సమక్షంలో సంతకాలు చేయిస్తారు. వివాహానికి హాజరైన ప్రజలతో సాక్షి సంతకాలు చేయిస్తారు. నాలుగు వేల ప్రేమ పెళ్లిల్లు చేసిన వేనేపల్లి కొన్నాళ్ల పాటు వారి బాగోగులు చూసుకుంటాడు. వారి మధ్య భేదాభిప్రాయాలు తలెత్తినా సరిదిద్దే ప్రయత్నాలు చేస్తారు. ప్రేమజంటలను, వారి తల్లిదండ్రులను కలిపేందుకు చొరవచూపుతాడు. ఎంతటి కులం వారితోనైనా నిబ్బరంగా నిలబడి పర్యవసానాలకు కోసం చూడకుండా నచ్చజెప్పేందుకు ప్రయత్నిస్తారు.


మానవహక్కుల నేత సుబ్బారావు సమక్షంలో ఓ ప్రేమ జంటకు వివాహం జరిపిస్తున్న వేనేపల్లి పాండురంగారావు(ఫైల్)

నాలుగువేలకు పైగా ప్రేమ వివాహాలు జరిపించా



కులాల, మతాల, ఆర్థిక వ్యత్యాసాలతో మేజర్ల ప్రేమ వివాహానికి పెద్దలు అడ్డుతగులుతున్నారని అనేకమంది నన్ను ఆశ్రయించారు. వారి సమాచారాన్ని తెలుసుకుని వీలుంటే తల్లిదండ్రులకు సమాచారమిచ్చి వారి సమక్షంలో వివాహం జరిపించే వాడిని. అహంకారంతో కక్షలకు పాల్పడే అవకాశం ఉన్న సందర్భాల్లో తల్లిదండ్రులకు తెలియకుండా ఆ జంటకు ఊరి ప్రజల సమక్షంలో దండలు మార్చి ఒకటి చేసేవారం. అవసరమైతే వారికి కొంతకాలం ఆశ్రయం కల్పించడం, వారి బాగోగులపై సమాచారం సేకరణ చేయడం చేశా. నాలుగు వేలకు పైగా వివాహాలు జరిపించా.

వేనేపల్లి పాండురంగారావు.

చెట్టు పైనుంచి గీత కార్మికుడు మృతి

అనంతగిరి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలో తాటిచెట్టు పైనుంచి గీత కార్మికుడు మృతి చెందాడు. ఖానాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు పోలంపల్లి వీరయ్య గురువారం రోజు మాదిరే తాటిచెట్టు ఎక్కాడు. పైనుంచి జారిపడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వీరయ్య మృతదేహాన్ని గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు సందర్శించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వీరయ్య కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

వాహనం ఢీకొని మహిళ మృతి

కట్టంగూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి):నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం అయిటిపాముల గ్రామశివారులో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి చెందింది. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం కేతేపల్లి మండలానికి చెందిన పగిళ్ల విమలమ్మ కొంతకాలంగా మతిస్థిమితం తప్పి ఇంటి నుంచి వెళ్లిపోతుంది. గురువారం అయిటిపాములలో గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందింది. ఆమె కుమారుడు సైదులు విమలమ్మ మృతదేహాన్ని గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు.

సీఐ ధనుంజయ్యగౌడ్ ఐజీ ఆఫీస్‌కు అటాచ్

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : క్రైం మిర్రర్ డిజిటల్ పత్రిక వ్యవహారంలో నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి సీఐ ధనుంజయగౌడ్‌పై ఆ శాఖ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. సీఐని ఐజీ కార్యాలయానికి అటాచ్ చేయడంతో పాటు కట్టంగూరు పోలీస్‌స్టేషన్‌లోని కానిస్టేబుల్ ఖలీల్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. క్రైమ్‌మిర్రర్ డిజిటల్ పత్రిక ముసుగులో కొంతమంది అధికారులు, వ్యాపారుల నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం రావడంతో విచారణ జరిపి వారిపై కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. కాగా ఈ వ్యవహారంలో ఆ పత్రిక విలేకరులకు రహస్యంగా పోలీస్ శాఖ అధికారులు సమాచారం అందిస్తూ పలు ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. కాగా గుడిపల్లి మండలంలోని నారాయణరెడ్డి హత్యకేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిపై దాడికి చేయగా తీవ్రంగా గాయపడటంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందతున్నాడు. ఈ ఘటనపై ఏఎస్పీ మౌనికను విచారణ అధికారిగా నియమించి రెండురోజుల్లో నివేదిక ఇవ్వాలని ఎస్పీ ఆదేశాలు జారీచేసినట్లు సమాచారం.

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య


పవన్(ఫైల్)

రాజాపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెందిన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రఘునాథ్‌పూర్‌లో బిట్ల పవన్(25) గ్రామంలో ఇల్లు అద్దెకు తీసుకొని హోటల్ నిర్వహిస్తున్నాడు. తన కుటుంబసభ్యులతో అద్దె ఇంట్లో ఉంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పవన్ గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు.

ఆటో డ్రైవర్‌కు ఎనిమిదేళ్ల జైలు శిక్ష

మర్రిగూడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మద్యం మత్తులో రోడ్డు ప్రమాదానికి కారణమైన వ్యక్తికి ఎనిమిదేళ్ల జైలు శిక్ష పడినట్లు నల్లగొండ జిల్లా మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 2021 నవంబరులో మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన మల్లిరెడ్డి వెంకటరెడ్డి మద్యం సేవించి ఆటోలో వెళూ అదే గ్రామానికి చెందిన మామిడి శంకరయ్యకు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి భార్య మామిడి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసిన అధికారులు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. కేసు విచారణలో మద్యం మత్తులో శంకరయ్య మృతికి వెంకటరెడ్డి కారణమయ్యాడని నిర్ధారణ కావడంతో నల్లగొండ జడ్జి దుర్గాప్రసాద్ ఎనిమిదేళ్ల జైలు శిక్ష, రూ.5వేల జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

పులిచింతల సమాచారం

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ఉభయ తెలుగు రాష్ట్రాల సరిహద్దుల్లోని పులిచింతల ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175(45.77 టీఎంసీలు) అడుగులు కాగా గురువారం సాయంత్రానికి 167.84(35.37 టీఎంసీలు) అడుగులుగా ఉంది. తెలంగాణ జల విద్యుత్ కేంద్రం 2,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తుండగా ఇన్‌ఫ్లో 0 కూసెక్కులు, అవుట్‌ఫ్లో 2,000 క్యూసెక్కులుగా నమోదైంది.

ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య


హర్యానాయక్ మృతదేహం

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలతో ఓ రైతు బలవన్మరణానికి పాల్పడ్డాడు. గురువారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఎర్రకాలువతండా ఆవాసం కొత్తపేట తండాలో ఈ సంఘటన జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపేట తండాకు చెందిన నానావత్ హర్యానాయక్(50)తనకున్న 1.10 గుంటల పొలాన్ని సేద్యం చేసుకుంటున్నాడు. కుమార్తెకు అరుణకు ఇటీవల వివాహం చేశాడు. ఈ క్రమంలో పొలానికి సాగు నీరు అందకపోవడం, వివాహ ఖర్చుల కోసం చేసిన అప్పులతో కొద్ది రోజులుగా మానసికంగా ఇబ్బందులు పడుతున్నాడు. గురువారం తన కుమార్తెను చూడాలనిపిస్తుందని ఫోన్ చేసి ఇంటికి రమ్మని పొలం వద్దకు వెళ్లాడు. భార్య లక్ష్మితో పొలం వద్దకు వెళ్లివస్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లిన రైతు హర్యా కొద్దిసేపటికే అక్కడే ఉన్న వేపచెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వ్యవసాయ ఖర్చులు, కుటుంబ పోషణ కోసం సుమారు రూ. 5లక్షల వరకు చేశాడు. కొద్దిపాటి భూమిలో వచ్చే ఆదాయంతో చేసిన అప్పులు తీర్చలేక, అరువు ఇచ్చిన వారినుంచి ఎదురవుతున్న ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక మానసికంగా కుంగిపోయి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. వ్యవసాయ పొలం గట్టుపై ఉన్న వేప చెట్టుకు వేలాడుతున్న హర్యా మృతదేహాన్ని గుర్తించిన సమీప రైతులు గ్రామస్థులకు సమాచారం ఇచ్చారు. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న రూరల్ ఎస్ఐ పిల్లి లోకేష్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. తండ్రి ఫోన్‌చేసిన కొద్ది గంటల వ్యవధిలోనే ఆత్మహత్యకు పాల్పడగా, తండ్రిపై ప్రేమతో పలకరించేందుకు వచ్చిన కుమార్తె అరుణ తండ్రి విగత జీవిగా మారడాన్ని జీర్ణించుకోలేక బోరుమని విలపించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసురొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లోకేష్‌కుమార్ తెలిపారు.

22 టన్నుల యూరియా నిల్వలు బ్లాక్

తిరుమలగిరి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మునిసిపల్ కేంద్రంలోని శ్రీ వరలక్ష్మి ఫెర్టిలైజర్ దుకాణంలో అక్రమంగా నిల్వ చేసిన 22 టన్నుల యూరియాను అధికారులు తనిఖీలో పట్టుకున్నారు. మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం గురువారం మునిసిపల్ కేంద్రంలోని ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేయగా వరలక్ష్మి ఫెర్టిలైజర్ దుకాణంలో అక్రమంగా 22 టన్నుల యూరియా నిల్వలున్నట్లు గుర్తించామన్నారు. స్టాక్ బోర్డు కూడా గత డిసెంబరుకు సంబంధించిందేనని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా యూరియా నిల్వచేసిన దుకాణ యజయానిపై ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. యూరియా అక్రమంగా నిల్వచేస్తే చర్యలు తప్పవన్నారు.



యూరియాను అక్రమంగా నిల్వ చేసిన ఫెర్టిలైజర్ దుకాణం

పాతగుట్ట బ్రహ్మోత్సవాలు పరిపూర్ణం

● స్వయంభువులకు అష్టోత్తర శతఘటాభిషేకం



ఆలయంలో మహాకుంభ కలశంతో ప్రధానార్చకుడు లక్ష్మీనరసింహచార్యులు బృందం

భువనగిరి అర్బన్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వారం రోజులుగా సాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం అష్టోత్తర శతఘటాభిషేకంతో పరిసమాప్తమయ్యాయి. ఈ నెల 3 నుంచి 6 వరకు అధ్యయనోత్సవాలు, 7 నుంచి 13 వరకు నిర్విఘ్నంగా సాగిన బ్రహ్మోత్సవాలు చివరి రోజు గర్భాలయంలో అర్చకులు వేద మంత్రాలతో 108 కలశాలతో అష్టోత్తర శతఘటాభిషేక పూజలు నిర్వహించారు. ముందుగా యాగశాలలో పంచసూక్తాలు, మూలమంత్రాలతో హోమం, పూర్ణాహుతి పూజలు చేశారు. అనంతరం వేదమంత్రాలు, మంగళవాయిద్యాలతో స్వయంభూలక్ష్మీ నరసింహులకు అభిషేక పూజలు జరిపారు. గురువారం రాత్రి స్వామి వారి శృంగార డోలోత్సవం, దేవతోద్వాసన కార్యక్రమాలను సంప్రదాయరీతిలో నిర్వహించారు. స్వామివారి నిర్వాహకులకు అర్చకబృందం మహదాశీర్వచనం, పండిత సన్మా నించారు.వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రధానార్చకుడు నల్లందీగల్ లక్ష్మీనరసింహచార్యులు, కాండూరి వెంకటాచార్యులు, ఉప ప్రధానార్చకుడు భట్టర్ సురేంద్రాచార్యులు, కొడకండ్ల మాదవాచార్యులు, రుత్వికులు, వేదపండితులు, అర్చక బృందం వైదిక పర్వాలను నిర్వహించగా ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహమూర్తి, ఈవో ఏ.భాస్కర్‌రావు, డీఈవో దోర్బల భాస్కర్‌శర్మ, ఏఈవో దూశెట్టి కృష్ణ, పర్యవేక్షకుడు శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు

లక్ష్మీ నరసింహ స్వామివారి దివ్యక్షేత్రంలో గురువారం నిత్య కైంకర్యాలు పాంచారాత్రగమశాస్త్ర రీతిలో వైభవంగా నిర్వహించారు. ప్రధానాలయ నైరుతి దిశలో అష్టభుజి ప్రాకార మండపంలో ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలు, ముత్యాలు, బంగారు, వజ్రవైఢూర్యాలతో దివ్యమనోహరంగా అలంకరించిన అర్చకులు గజవాహన సేవలో తీర్చిదిద్ది వేద మంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల నడుమ సేవోత్సవం చేపట్టారు. ఉత్సవమూర్తులను కల్యాణ మండపంలో అధిష్ఠింపజేసి, విష్వక్సేనుడి తొలిపూజలతో కల్యాణతంతు కొనసాగింది. స్వామిఅమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చకస్వాములు నిజాభిషేకం, నిత్యార్చనలు చేపట్టారు. అలాగే కొండపైన శివాలయంలో శ్రీపర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామికి నిత్య పూజలు, యాగశాలలో నిత్య రుద్రహవనం శైవాగమ పద్ధతిలో నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.39,00,400 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు.

ఆలగడపలో టోల్ వసూలు నిలిపివేయాలి

● అఖిల పక్షం సమావేశంలో నాయకులు



అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న నాయకులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): టోల్ గేటుకు 20 కిలో మీటర్ల పరిధిలో ఉన్న ప్రాంతాలవారు ఆలగడప టోల్ రుసుము చెల్లించవద్దని మట్టి మనుషుల వేదిక కన్వీనర్ వేనేపల్లి పాండురంగారావు అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం ఆలగడపలో టోల్ వసూల్‌కు వ్యతిరేకంగా గురువారం నిర్వహించిన అఖిలపక్షం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలగడపలో టోల్ వసూలు అశాస్త్రీయం, అన్యాయమైనదని పేర్కొన్నారు. కోదాడ-ఖమ్మం రహదారి విస్తరణ చేపట్టిన ఆదాని కంపెనీ కోసం డబ్బుల వసూలుకు దొడ్డిదారిలో టోల్ వసూలుకు తెగబడ్డారన్నారు. పనులు పూర్తి కాకుండానే టోల్ వసూలు చేపటినందున ప్రయాణికులెవరూ టోల్ చెల్లించవద్దని కోరారు. జాతీయ రహదారి పేరుతో 20 కిలో మీటర్ల పరిధిలోని వాహనాలకు రూ.365 ఫీజు వసూలు చేస్తున్నట్లు చెప్పడంలో వాస్తవం లేదన్నారు. జాతీయ రహదారి ఎంత మాత్రం కాదన్నారు. ఇది కేవలం జడ్చర్ల, భద్రాచలం లింకురోడ్డు మాత్రమేనని అన్నారు. దీనిని ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రతిఘటించి పోరాడాలన్నారు. అఖిలపక్ష సమావేశంలో విశ్రాంత తహసీల్దార్ దైద నాగయ్య, మీర్జా, బుచ్చిరెడ్డి, రామన్న, మహేశ్, పట్టేటి వెంకన్న, రమేశ్ పాల్గొన్నారు.

పసిడి ధర పరుగు

(5వ పేజీ తరువాయి)

తీయడం, తయారీ చార్జీలు కలుపుకుంటే పుస్తెల తాడుకు సుమారు రూ.రెండులక్షల వరకు ఖర్చవుతుందంటున్నారు. మంగళ సూత్రం, మట్టెలు చేయించాలన్నా రూ.60 వేలు దాటుతున్నాయంటున్నారు. పెళ్లి అంటేనే వెండి, బంగారంతో ముడిపడి ఉంటుంది. వాటి ధరలు రోజురోజుకు పెరుగుతుండటంతో వివాహాలు కుదుర్చుకున్నవారు వెండి, బంగారం కొనలేక తలలు పట్టుకుంటున్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు అమ్మాయి వివాహానికి కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకంలో రూ.1,00,116తోపాటు తులం బంగారం ఇస్తామని ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం ఆ హామీ అమలు చేస్తే తమకు కొంత ఆసరాగా ఉంటుందని, అమ్మాయిల తల్లిదండ్రులు అంటున్నారు. కల్యాణలక్ష్మీలో ఇచ్చే నగదుతో పాటు తులం బంగారం ఇవ్వాలని కోరుతున్నారు.



వ్యాపారాలు తగ్గాయి

పెరుగుతున్న బంగారం ధరలతో వ్యాపారాలు తగ్గాయి. వినియోగదారుల కొనుగోలు చేసేందుకు పెద్దగా ఆసక్తి చూపడంలేదు. శుభకార్యాలు ఉన్న వారు మాత్రమే కొంత మొత్తంలో కొనుగోలు చేస్తున్నారు. గతంలో బంగారాన్ని ముందస్తుగా కొనుగోలు చేసి నిల్వ ఉంచేవాళ్లం. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా పోయింది.

-అంతటి సైదులుగౌడ్, కనకదుర్గజ్యుయల్లర్స్ సూర్యాపేట

కన్నీరు పెట్టిస్తున్న మిర్చి

● తెగుళ్లతో తగ్గిన దిగుబడులు ● ధరలేక రైతుల విలవిల

(ఆంధ్రజ్యోతి - హుజూర్‌నగర్) జిల్లాలో మిర్చి పంట రైతుల కంట కన్నీరు పెట్టిస్తుంది. పంటలకు తెగుళ్ల సోకడంతో పంట దిగుబడి భారీగా తగ్గిపోయింది. జిల్లాలోని హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తి, సూర్యాపేట ప్రాంతాలలోని అనేక గ్రామాల్లో రైతులు మిర్చి సాగు చేశారు. కాగా మిర్చికి తెగుళ్ల సోకడంతో పూర్తిస్థాయిలో దిగుబడి తగ్గిపోయింది. మిర్చిపంట దేశవాళి రకానికి ఎకరానికి 4 క్వింటాళ్ల కూడా దిగుబడి రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా సీడ్ రకానికి మాత్రం 12 నుంచి 18 క్వింటాళ్ల దిగుబడి వస్తున్నట్లు మిర్చి రైతులు పేర్కొంటున్నారు. కాగా జనవరి నుంచి మిర్చిపంట పూత దశకు చేరుకుంది. దేశవాళి రకం మిర్చిపంట నల్లి, వైరస్(బొబ్బర) వ్యాధి సోకింది. మొత్తం ఎకరానికి కనీసం 20 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా కనీసం 5 క్వింటాళ్ల దిగుబడి కూడా రావడం లేదని జిల్లాలోని అనేక ప్రాంతాల్లో మిర్చి దేశవాళీ రకం పూర్తిస్థాయిలో దెబ్బతినడం వలన రైతులు ఒక్కసారిగా అప్పుల ఊబిలో కూరుకపోయారు.

గిట్టుబాటు ధర రాక తీవ్ర ఇబ్బందులు

కాగాజనవరి నుంచి మిర్చి కోస్తున్న రైతులకు గిట్టుబాటు ధర రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. క్వింటా మిర్చి రూ. 10 నుంచి 12వేల మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. 40 శాతం మంది రైతులు ఏసీ గోదాములకు తరలిస్తుండగా 60 శాతం మంది రైతులు మధ్య దళారీలకు విక్రయిస్తున్నారు. వాస్తవంగా మిర్చి రైతులకు క్వింటా రూ.20వేలు మద్దతు ధర ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. కానీ ప్రభుత్వాలు పట్టించుకోక పోవడంతో మిర్చిపంటను సగం ధర కూడా రావడం లేదని రైతులు పేర్కొంటున్నారు. జిల్లాలో మిర్చిపంట 2023-24లో 19,284 ఎకరాల్లో సాగు చేయగా దానితో పాటు పత్తిపంట 88,869 ఎకరాలలో సాగు చేశారు. అదే విధంగా 2024-25లో పత్తి 88,314 ఎకరాల్లో సాగు చేయగా మిర్చి 14,915 ఎకరాల్లో సాగు చేశారు. హుజూర్‌నగర్ డివిజన్‌లో 10,354 ఎకరాల్లో మిర్చి సాగు చేయగా పత్తిపంట 25,921 ఎకరాలలో సాగు చేశారు. చింతలపాలెంలో 7,123 ఎకరాల్లో, మఠంపల్లిలో 2,336, మేళ్లచెరువు 860, పాలకీవీడులో 32 ఎకరాల్లో మిర్చి వేశారు. జిల్లాలోని సూర్యాపేట, తుంగతుర్తి ప్రాంతాల్లో సైతం మిర్చిపంటను పెద్ద మొత్తంలో సాగు చేయడం గమనార్హం. కాగా మార్కెట్‌లో అక్కడక్కడ మిర్చి సుమారు క్వింటా రూ. 13వేలకు కొనుగోలు చేస్తుండగా 80 శాతం మిర్చిని 12వేల లోపే కొనుగోలు చేస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. జిల్లాలోని కృష్ణా పరీవాహక ప్రాంతం దొండపాడు, చింతలాపాలెం, గుడిమల్కాపురం ప్రాంతాలలో ఏసీ గోదాములు ఉండగా రైతులు 30శాతం మంది నిల్వ చేస్తున్నారు. 70 శాతం మంది రైతులు తెలంగాణ ప్రాంతంలోని హుజూర్‌నగర్, కోదాడ డివిజన్‌ల్లో మిర్చిపంటను సాగు చేసిన రైతులు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, పల్నాడు జిల్లాలకు తీసుకెళ్లి అమ్ముకుంటున్నారు. తెలంగాణ నుంచి వచ్చే రైతులకు క్వింటాకు రూ. 1000 నుంచి 2000ల వరకు అదనంగా గిట్టుబాటు లభిస్తుందని రైతులు పేర్కొంటున్నారు. కాగా రైతులు పండించిన పంట మొత్తం ఇంటికి వచ్చేసమయానికి ధర లేకపోవడంతో రైతులు తల్లడిల్లిపోతున్నారు.



చింతలపాలెం మండలాలలో సాగు చేసిన మిర్చిపంట

రోజు కూలి రూ.200 మాత్రమే

సూర్యాపేట జిల్లాలో హుజూర్‌నగర్ డివిజన్‌లో మిర్చి అధికంగా చింతలపాలెం మండలంలో సాగు చేయగా మిర్చిని కోసేందుకు అక్కడి రైతులు హుజూర్‌నగర్, గరిడేపల్లి, నేరేడుచర్ల మండలాలకు చెందిన వేలాది మంది కూలీలు ప్రతిరోజు ట్రాక్టర్లు, ఆటోలపై చింతలపాలెం ప్రాంతాలకు వెళ్తున్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5గంటల వరకు పంటలు కోస్తున్నారు. కాగా వారికి ప్రతిరోజు కూలి కేవలం రూ. 200 మాత్రమే లభిస్తుంది .ఆటో లేదా ట్రాక్టర్ పై వెళ్లి వచ్చేందుకు కొంతమంది రైతులు ప్రతిరోజు రూ.50 అదనంగా చెల్లిస్తునానరు మొత్తంగా చూస్తే రూ.250 కూలి మాత్ర మే గిట్టు బాటు అవుతుంది. కాగా పంటల దిగుబడి తగ్గిన నేపథ్యంలో కూలి రేట్లు కూడా తక్కువగా ఇస్తున్నట్లు కూలీలు పేర్కొంటున్నారు.

దిగుబడి తక్కువగా వచ్చింది.



ఉమ్మడి మేళ్లచెరువు మండలంలో మిర్చిపంట దిగుబడి తక్కువగా వచ్చింది. దేశవాళి రకంతో తీవ్రంగా నష్టపోయాం. కోడ్టి గొప్ప సీడ్స్ రకం మేలు జరిగినా దిగుబడి లేకుండా పోయింది. దీనికితోడు మధ్య దళారీల వల్ల రేట్లు పూర్తిగా తగ్గిపోయాయి. క్వింటా మిర్చి రూ.13 వేలు కూడా లేకుండా పోయింది. రాష్ట్ర ప్రభుత్వమే మిర్చిపంటను కొనుగోలు చేసి మద్దతు గిట్టుబాటు ధర అందించాలి.

-వర్రా వెంకటరెడ్డి రైతు మేళ్లచెరువు

దేవాదాయ శాఖ పనులు

తుది దశకు



కొనసాగుతున్న నీటి సంపు పనులు

(సూర్యాపేట-ఆంధ్రజ్యోతి)

తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద రెండో జాతర.. గొల్లగట్టు జాతర పనులు కొనసాగుతున్నాయి. భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పనులు దాదాపు పూర్తికావొచ్చాయి. భక్తులు పుణ్య స్నానాల కోసం గతంలో ఉన్న షవర్లనే మరమ్మతు చేయించడం మినహా, కొత్తగా ఎలాంటి నిర్మాణాలు చేయలేదు. తలనీలాలు సమర్పించే భక్తులు స్నానాలు చేయడానికి కోనేరుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. తాగు నీటి కోసం గుట్టపైన పెద్దగా కుళాయిలు నిర్మించలేదు. ప్రస్తుతం ఎండ వేడిమిని చూస్తే నీటి కోసం ఇబ్బందులు తప్పేలా లేవు. ప్రస్తుతం హుండీలను శుభ్రపర్చడం పూర్తయింది. ఆదివారం నుంచి హుండీలను ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాగం చర్యలు తీసుకుంది. గుట్టపైన జంతుబలి ద్వారా వచ్చే రక్తం చెరువులో కలవకుండా ఉండేందుకు రక్తం పీల్చే యంత్రాన్ని మునిసిపల్ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు ఎండ వేడిమిని కాపాడేందుకు ఇప్పటికే చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. లడ్డు పులిహోర విక్రయాలకు, వైద్య, పోలీసు, జర్నలిస్టులు, దేవాదాయ సిబ్బంది కోసం స్టాల్స్ ఏర్పాట్లలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది.

పూర్తవుతున్న దుకాణాల కేటాయింపులు

జాతరకు వచ్చే భక్తులకు కోసం ఏర్పాటు చేసే దుకాణదారులకు మునిసిపాలిటీ ఆధ్వర్యంలో దుకాణాల కేటాయింపు దాదాపుగా పూర్తికావొచ్చింది. దుకాణదారులకు కేటాయించిన రెండు, మూడు గజాల స్థలాలను కొలిచి వారికి అప్పగిస్తున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేస్తున్నారు.

అప్పులు తీర్చేందుకు ఆప్తురాలి హత్య

● చోరీ చేసిన సొత్తుతో ఈఎంఐ చెల్లింపు
● వీడిన ఆలేరులో వృద్ధురాలి హత్య మిస్టరీ
● బంగారం కోసం హత్య చేసిన సమీప బంధువు
● 24 గంటల్లో మిస్టరీని ఛేదించిన పోలీసులు

భువనగిరి టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): అప్పులు తీర్చుకునేందుకు సమీప బంధువైన(వరుసకు అల్లుడు) వృద్ధురాలిని హత్య చేశాడు... దోచుకున్న ఆభరణాలను విక్రయించేందుకు తరలిస్తూ నిందితుడు పోలీసులకు పట్టుబడ్డాడు. దీంతో యాదాద్రిభువనగిరి జిల్లాఆలేరులో జరిగిన వృద్ధురాలి హత్య మిస్టరీ 24 గంటల్లోనే వీడింది. ఈ మేరకు యాదాద్రి జోన్ డీసీపీ రాజేష్‌చంద్ర గురువారం భువనగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. జనగామ జిల్లాకు చెందిన కారు డ్రైవర్ పుల్లంగుల శంకర్ ఇటీవల అప్పుల పాలయ్యాడు. అలాగే బ్యాంకులలో ఈఎంఐలను కూడా చెల్లించడం లేదు. దీంతో అప్పులు ఇచ్చిన వారు వసూళ్ల కోసం శంకర్‌పై ఒత్తిడి పెంచడంతో తప్పించుకుని తిరుగుతున్నాడు. అయితే అప్పుల ఊబి నుంచి తప్పించుకునేందుకు సులభ సంపాదనపై కన్నేసిన శంకర్ కొన్ని నెలలుగా ఆలేరులోని రంగనాయకమ్మ వీధిలో ఒంటరిగా ఉంటున్న సమీప బంధువు తునికి మణెమ్మ(70) మెడలో ఉన్న బంగారంపై కన్నేశాడు. రెండు నెలలుగా నాలుగు పర్యాయాలు వృద్ధురాలికి ఇంటికి వచ్చిపోయాడు. అదును కోసం చూస్తున్న శంకర్ ఈ నెల 13న మధ్యాహ్నం మణెమ్మ ఒంటరిగా ఉండటాన్ని గమనించి ఆమెను హత్య చేసి ఆమె మెడలోని రెండున్నర తులాల విలువైన బంగారు గొలుసు, రూ.5,720 నగదును అపహరించుకొని పారిపోయాడు. హత్య జరిగిన కొద్దిసేపటికి పక్కింటిలోనే ఉంటున్న ఆమె కుమారుడు తునికి రామారావు గమనించి పోలీసులకు ఫిర్యాదుచేశాడు. శంకర్‌పై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. అలాగే హత్య చేసి చోరీ చేసిన సొత్తుతో అదే రోజు ఈఎంఐలను కూడా చెల్లించాడు. దీంతో ఆలేరు ఎస్ఐ కే.రజినీకర్ కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో గురువారం ఆలేరు పట్టణ శివారులో చేపట్టిన వాహన తనిఖీలో అనుమానాస్పద స్థితిలో పట్టుబడిన శంకర్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా మణెమ్మను హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో నిందితుడి నుంచి రూ.2,05,720 విలువైన బంగారు ఆభరణాలు, నగదు, సెల్‌ఫోన్, కారు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చి జైలుకు తరలించారు. 24గంటల్లో హత్య మిస్టరీని ఛేదించిన ఆలేరు పోలీసులను డీసీపీ అభినందించారు. సమావేశంలో యాదగిరిగుట్ట ఏసీపీ పీ.రమేష్‌కుమార్, యాదగిరిగుట్ట రూరల్ సీఐ ఎం.కొండల్‌రావ పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ రాజేష్ చంద్ర

వృద్ధ తల్లిదండ్రులను వేరుగా ఉంచవద్దు :డీసీపీ

వృద్ధాప్య తల్లిదండ్రులను వేరుగా ఉంచవద్దని డీసీపీ ఎం రాజేష్‌చంద్ర సూచించారు. ఆలేరుకు చెందిన తునికి మణెమ్మను వేరుగా ఉంచడంతోనే హత్యకు గురైందన్నారు. అలాగే ఒంటరి మహిళలు బంగారు ఆభరణాలను ధరించరాదని సూచించారు. ఒంటిరి మహిళలు, వృద్ధులే లక్ష్యంగా క్రిమినల్ చర్యలు పెరుగుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రుల సంక్షేమంపై కుటుంబ సభ్యులు జాగ్రత్తలు వహించాలని సూచించారు.

బైక్‌లను ఢీకొట్టిన వాహనాలు

● వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్ర గాయాలు, ఇద్దరికి తీవ్ర గాయాలు

నాగార్జునసాగర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కారు, ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తాత మనువరాలికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదం సాగర్ హిల్‌కాలనీ డౌన్‌పార్కు, ముత్యాలమ్మ ఆలయం వద్ద గురువారం జరిగింది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... సాగర్ హిల్‌కాలనీకి చెందిన జటావత్ శ్రీను తన మనవరాలు సేనావత్ సింధుతో కలిసి తన ద్విచక్ర వాహనంపై పైలాన్‌కాలనీ నుంచి హిల్‌కాలనీకి వస్తున్నాడు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న కారు బైక్‌ను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కారు అద్దాలు పగిలి శ్రీను, సింధులకు తీవ్ర గాయాలయ్యాయి. కారు ఢీకొట్టడంతో ద్విచక్రవాహనం ముళ్ల పొదల్లోకి వెళ్లింది. ఆ సమయంలో అటుగా వెళ్తున్న డెలివరీ బాయ్ పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయాలపాలైన తాత, మనువరాలిని చికిత్స నిమిత్తం స్థానిక కమలానెహ్రూ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స చేసిన అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం నల్లగొండకు తరలించారు.

డీసీఎం ఢీకొని ఇద్దరికి తీవ్రగాయాలు

మఠ్రిగూడ: డీసీఎం, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదం గురువారం మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామశివారులో జరిగింది. వట్టిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీరాములు కుమారుడు ఎడ్ల పవన్ అతని స్నేహితుడు బిట్టుతో కలిసి తన పొలం వద్దకు వెళ్లాడు. అక్కడి నుంచి టమాటాలను ద్విచక్రవాహనంపై తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో ఎక్కుతుండగా అతివేగంగా వచ్చిన డీసీఎం బైక్‌న ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పవన్, బిట్టుకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై మఠ్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డి వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

సహజీవనం చేస్తున్న మహిళపై హత్యాయత్నం

• గొడ్డలితో దాడి, తీవ్రగాయాలు



గాయపడిన వరమ్మ

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సహజీవనం చేస్తున్న మహిళపై ఓ వ్యక్తి హత్యాయత్నం చేశాడు. బుధవారం రాత్రి నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం శాపల్లి గ్రామంలో ఈ సంఘటన జరిగింది. ఎస్ఐ క్రాంతికుమార్‌తో పాటు గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... శాపల్లి గ్రామానికి చెందిన భాషపాక సైదులుకు 12 సంవత్సరాల క్రితం వివాహంకాగా, రెండేళ్ల అనంతరం భార్య వదిలేసి వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన వరమ్మ అనే మహిళతో ఏర్పడిన పరిచయం సహజీవనానికి దారితీసింది. వీరిద్దరూ ఎనిమిది సంవత్సరాలుగా ఒకే ఇంట్లో ఉంటూ సహజీవనం చేస్తున్నారు. కొద్దికాలంగా వరమ్మ ప్రవర్తనపై అనుమానం వ్యక్తంచేస్తున్న సైదులు బుధవారం రాత్రి గొడవపడి క్షణికావేశంలో గొడ్డలితో దాడి చేశాడు. తప్పించుకునే ప్రయత్నంలో తలపై తాకడంతో వరమ్మ గాయపడింది. దీంతో ఇంటి నుంచి వెళ్లిపోవడంతో గమనించిన బంధువులు ఆమెను చికిత్స నిమిత్తం వెంటనే హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. వరమ్మను తల్లిగారింటి నుంచి డబ్బులు తేవాలని తరుచూ గొడవ పెట్టుకునేవాడని, ఆ క్రమంలోనే గొడ్డలితో దాడిచేసి గాయపరిచాడని వరమ్మ తల్లి బకరం రేణుక ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపారు.

పారదర్శకంగా ఉపాధి హామీ పనులు చేపట్టాలి

● డీఆర్‌డీవో టి.నాగిరెడ్డి

భువనగిరి రూరల్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): కూలీల వలసలను నివారించేందుకు చేపడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను సిబ్బంది పారదర్శకంగా చేపట్టాలని డీఆర్‌డీవో టి.నాగిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక జడ్పీ కార్యాలయంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 1 ఏప్రిల్ 2023 నుంచి 13 ఫిబ్రవరి 2025 వరకు భువనగిరి మండలంలో రూ.6,04,93,615 ఉపాధి నిధులతో 707 పనులు చేపట్టారు. అదేవిధంగా రూ.1,80,39,249 పంచాయతీ రాజ్ పనులకు సంబంధించి వివిధ అభివృద్ధి పనులను ఉపాధి హామీ కింద చేపట్టారు. మండలంలోని 34 గ్రామపంచాయతీలకు సంబంధించి గ్రామాలవారీగా సామాజిక తనిఖీ నిర్వహించారు. సోషల్ ఆడిట్ స్టేట్ రిసోర్స్ పర్సన్ రమేశ్ ఆధ్వర్యంలో నెల రోజులుగా గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాగా ప్రజావేదికలో పలు పనులపై సమీక్షించగా ఏపీవో రూ.6వేలు, ఈసీ రూ.3883, నలుగురు టెక్నికల్ అసిస్టెంట్లు రూ.50,998, కంప్యూటర్ ఆపరేటర్ రూ.4వేలు, 15మంది పంచాయతీ కార్యదర్శుల నుంచి దాదాపు రూ.9వేలు, ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి రూ.4వేలు రికవరీకి ఆదేశిస్తూ, షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆదిత్య, ఎంపీడీవో శ్రీనివాస్, జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు బబ్బూరి శంకర్ గౌడ్, డీఆర్‌పీ బాబులాల్ పాల్గొన్నారు.

చెలక దగ్ధం

భువనగిరి టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): భువనగిరి పట్టణ శివారులోని నల్లగొండ రోడ్డు వెంట గురువారం సాయంత్రం అగ్ని ప్రమాదం సంభవించింది. నిరుపయోగంగా ఉన్న చెలకలో పెరిగిన గడ్డిలో గుర్తు తెలియని వ్యక్తి కాల్చిపడేసిన సిగరెట్‌తో అగ్ని ప్రమాదం జరిగిన సుమారు నాలుగు ఎకరాల పాటు చెలక దగ్ధమైంది. ఈ ఘటనలో ఎలాంటి ఆస్తి నష్టం జరుగలేదు. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో 19 మంది

(5వ పేజీ తరువాయి)

తలపడుతుండగా, పాగా వేసేందుకు బీజేపీ యత్నిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రత్యక్షంగా ఎవరికీ మద్దతు తెలపకుండా తటస్థంగా ఉంటే, బీసీ నినాదంతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ అభ్యర్థులకు మొదటి, ద్వితీయ ప్రాధాన్య ఓట్లు వేయాలని సూచిస్తున్నారు. దీంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోరు ఉత్కంఠగా సాగనుండగా, సర్వత్రా ఆసక్తి నెలకొంది.

ఐదుగురి మధ్యే ప్రధాన పోరు

సిట్టింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి యూటీఎఫ్ మద్దతుతో మరోసారి బరిలో దిగగా, ఈ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు ఆయన గట్టిగా ప్రయత్నిస్తున్నారు. పీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి టీపీఆర్టీయూ మద్దతుతో పోటీ చేస్తున్నారు.

పీఆర్టీయూటీఎస్ మద్దతుతో పింగిలి శ్రీపాల్, బీజేపీ అభ్యర్థిగా పులి సరోత్తంరెడ్డి పోటీచేస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ బీసీ నినాదంతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మద్దతుతో బరిలో నిలిచారు. ప్రధాన పోటీ ఈ ఐదుగురు అభ్యర్థుల మధ్యనే కొనసాగనుంది. దీంతో క్షేత్రస్థాయిలో వీరు ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తూ విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు.

ప్రధాన అభ్యర్థుల ఆస్తులు, అప్పులు ఇలా..

అభ్యర్థి	మద్దతు	ఆస్తులు	అప్పులు
అలుగుబెల్లి నర్సిరెడ్డి	యూటీఎఫ్	భార్య పేరున రూ.5.05కోట్లు	రూ.2.99కోట్లు
గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి	టీపీఆర్టీయూ	భార్య, పిల్లల పేరున రూ.77లక్షలు	రూ.57లక్షలు
పులి సరోత్తమ్‌రెడ్డి	బీజేపీ	రూ.1.31కోట్లు	రూ.21.81లక్షలు
పూల రవీందర్	బీసీ నినాదం, తీన్మార్ మల్లన్న	భార్య పేరున రూ.1.28కోట్లు	......
పింగిలి శ్రీపాల్‌రెడ్డి	పీఆర్టీయూటీఎస్	భార్య, పిల్లల పేరున రూ.2.29కోట్లు	రూ.1.36కోట్లు

మూసీ రెండో విడత నీటి విడుదల నిలిపివేత

కేతేపల్లి, ఫి బ్రవరి 13 (ఆం ధ్రజ్యోతి): మూసీ ఆయకట్టుకు రెండో విడత సాగునీటి విడుదలను అధికారులు గురువారం నిలిపివేశారు. మూసీ ప్రాజెక్టు కుడి, ఎడమకాల్వల ఆయకట్టులో యాసంగి పంటల సాగుకు వంద రోజుల పాటు సాగునీటిని అందించాలని నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఆ షెడ్యూల్ మేరకు ప్రాజెక్టు అధికారులు గత జనవరి 18వ తేదీ నుంచి ఆయకట్టుకు రెండో తడి నీటిని విడుదల చేస్తున్నారు. రెండో విడతలో నిర్ణయించిన 15 రోజుల గడువు ముగియడంతో ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ఆయకట్టుకు సాగు నీటి విడుదలను మూసీ ప్రాజెక్టు అధికారులు గురువారం ఉదయం నిలిపివేశారు. ఈ క్రమంలో రెండో విడత నీటి విడుదల నేపథ్యంలో ప్రాజెక్టు నీటిమట్టం 640.32 అడుగులు (3.29టీఎంసీలు)గా ఉంది. నీటి విడుదల నిలిపివేసే నాటికి దాదాపు 4 అడుగుల(0.75టీఎంసీలు) మేర తగ్గి 636.83 అడుగులు(2.54టీఎంసీ)లుగా నమోదైంది. నాడు ఎగువ నుంచి దాదాపు 200 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా ప్రస్తుతం ఇన్‌ఫ్లో లేదు. మరో 10 రోజుల విరామం తర్వాత ఈ నెల 23వ తేదీ నుంచి ఆయకట్టుకు మూడో విడత సాగు నీటిని విడుదల చేయాల్సి ఉంది.

డిగ్రీ బ్యాక్‌లాగ్ విద్యార్థులకు చివరి అవకాశం

● ఈనెల 28వ తేదీలోగా ఫీజు చెల్లించాలి

నల్లగొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఎంజీయూ పరిధిలో సంవత్సర ప్రాతిపదికన అభ్యసించి ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు చివరి అవకాశంగా ఈ నెల 28వ తేదీ వరకు ఫీజు గ డువు పొడగించినట్లు సీవోఈ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2011-12 బీఏ, బీకాం, బీఎస్సీ డిగ్రీలు అభ్యసించి ఫెయిల్ అయిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా డిగ్రీ సీబీసీఎస్ విధానంలో 20 16-17 విద్యా సంవత్సరం నుంచి 2019-20 విద్యా సంవత్సరం వరకు అభ్యసించి ఉత్తీర్ణత సాధించని వారికి సైతం ఈనెల 28 వ తేదీ లోపు ఫీజులు చెల్లించాలని తెలిపారు. డిగ్రీ త్రీ ప్లస్ టూ విద్యా సంవత్సరం అనంతరం కేవలం రెండేళ్ల కాలవ్యవధి లో పూర్తి చేయాల్సి ఉండగా వివిధ కారణాలతో ఫెయిల్ అయి న వారికి చివరి అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

'హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం'

శాలిగౌరారం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తుందని శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసిందని, మిగిలిన వారికి కూడా రుణమాఫీ చేస్తుందని అన్నారు. రైతు భరోసా నగదును జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిపక్షాలు ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నాయని అన్నారు.

సంత్ సేవాలాల్ జయంతిని సెలవుగా ప్రకటించాలి

మర్రిగూడ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సంత్ సేవాలాల్ జయంతిని ప్రభుత్వం ఫిబ్రవరి 15న సాధారణ సెలవుగా ప్రకటించాలని ట్రైబల్ టీచర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరికిషన్, చవాన్, ఉపాధ్యక్షుడు ఉదావత్ లచ్చిరాం డిమాండ్ చేశారు. స్కూల్ విరామ సమయంలో సేవాలాల్ జయంతి పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సంత్ సేవాలాల్ గిరిజనుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కేతావత్ శ్రీరామ్, రవీందర్ నాయక్, విఠల్‌నాయక్ పాల్గొన్నారు.

అధ్వానంగా కురుమర్తి రహదారి

పబ్లిక్ డిమాండ్ PUBLIC DEMAND


గుంతలమయంగా మారిన కట్టంగూరు - కురుమర్తి రోడ్డు

కట్టంగూరు: మండలంలోని కట్టంగూరు - కురుమర్తి రహదారి అధ్వానంగా మారింది. దీంతో ప్రయాణికులకు నరకంగా మారింది. అడుగడుగునా పెద్దగుంతలు ఉండటంతో రహదారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 20 సంవత్సరాల క్రితం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి గుండా మండలంలోని సత్యనారాయణపురం, అక్కలాయిగూడెం, కురుమర్తి, గార్లబాయిగూడెం, తేలువారిగూడెం గ్రామాలతో శాలిగౌరారం మండలంలోని ఆకారం, శాలిగౌరారం గ్రామాల నుంచి ప్రజలు నిత్యం వివిధ పనుల నిమిత్తం కట్టంగూరు, నల్లగొండ వెళ్లేందుకు ఈ రహదారి గుండా వెళ్తుంటారు. గుంతలమయమైన ఈ రహదారిలో ఎంతోమంది ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు జరిగి గాయాలపాలయ్యారు. ఇటీవల తూతూమంత్రంగా రహదారి ప్యాచ్ వర్క్ పనులు చేసి చేతులు దులుపుకున్నారు. సత్యనారాయణపురం వద్ద కంకర తేలి పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. కట్టంగూరు - కురుమర్తి గ్రామాల మధ్య 8 కిలోమీటర్ల దూరం ఉంటుంది. రహదారి అధ్వానంగా మారడంతో ఈ 8 కిలోమీటర్లు 30 నిమిషాల సమయం పడుతుంది. ఈ రహదారికి పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే రోడ్డు పనులు చేపట్టి ఇబ్బందులు పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు

పబ్లిక్ డిమాండ్ PUBLIC DEMAND


యరగండ్లపల్లిలో ప్రభుత్వ ప్లాట్లలో చేపట్టిన నిర్మాణాలు

మర్రిగూడ: నిరుపేదలకు చెందాల్సిన ప్రభుత్వ ప్లాట్లపై అక్రమార్కుల కన్ను ప డింది. పేదలకు అందాల్సిన ప్లాట్లు అధికారుల నిర్లక్ష్యంతో అక్రమదారుల పాలవుతున్నాయి. నకిలీపత్రాలతో ప్లాట్లను ఆక్రమిం చి నిర్మాణాలు చేపడుతున్నారు. మండలం లోని యరగండ్లపల్లి గ్రామంలో ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. దీంతో నిరుపేదలకు గూడు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు నీరుగారుతు న్నాయి. యరగండ్లపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 724, 725లోని భూమిని 9.30 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. బలహీన వర్గాల కోసం 293 ప్లాట్లు సిద్ధం చేసి అందులో 50మంది నిరుపేదలకు మాత్రమే పంపిణీ చేసింది. మిగిలిన 243ప్లాట్‌లు ఖాళీగా ఉన్నాయి. ఈ ఖాళీ ప్లాట్లపై అక్రమార్కుల కన్ను పడింది. గ్రా మానికి చెందిన కొందరు వాటిని ఆక్రమించి రాత్రికి రాత్రే ఇళ్ల నిర్మాణాలను చేపట్టారు. కొ న్నాళ్లుగా ఈ తతంగం జరుగుతున్న అధికారు లు పటించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్య వహరించడంతో ఒక ప్లాట్ నుంచి మొదలై అ న్ని ప్లాట్లు ప్రస్తుతం ఆక్రమణకు గురవుతున్నాయి. తాజా మాజీ సర్పంచ్ మాడెం శాంత మ్మవెంకటయ్య పలు సార్లు గ్రామస్థులతో కలిసి తహసీల్దార్‌కు, ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. మిగిలిన 243ప్లాట్లల్లో పలువురు ఇంటినిర్మాణాలు చేసి విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకొని పేదలకు ఇవ్వాలని కోరుతున్నారు.

16 నుంచి 'నేరడ' పెద్దగట్టు జాతర


నేరడలోని శ్రీలింగమంతుల స్వామి దేవాలయం

చిట్యాలరూరల్: చిట్యాల మండలం నేరడలో కొలువైన లింగమంతుల పెద్దగట్టు జాతర ఈ నెల 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు జరగనున్నది. సూర్యాపేట జిల్లాలో జరిగే పెద్దగట్టు జాతర సమయంలోనే నేరడలోని పెద్దగట్టు జాతరను కూడా నిర్వహించనున్నారు. ఏర్పాట్లను ఆలయ నిర్వాహకులు ప్రారంభించారు. 18న గంగాదేవి అమ్మవారి బోనాల ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. భక్తులు మాణిక్యమ్మ, ఆకుమంచమ్మ, లింగమంతులస్వామి, ఎలమంచమ్మ, చౌడమ్మతల్లి, గంగమ్మతల్లి, రేణుక ఎల్లమ్మతల్లి ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతున్నారు. రెండేళ్లకొకసారి జరిగే లింగమంతులస్వామి జాతరను వేద మంత్రోచ్చారణలు, భక్తుల భక్తిశ్రద్ధల నడుమ యాదవుల సంప్రదాయం ప్రకారం ఘనంగా నిర్వహించనున్నారు. జాతర ప్రారంభం సందర్భంగా 16న మొదటి రోజు సాయంత్రం ఫలహారపు బండ్లను గుట్టపైకి తీసుకెళ్లనున్నారు. మరునాడు 17న స్వామివారి కల్యాణ మహోత్సవం, బోనాల సమర్పించనున్నారు. కల్యాణం పూర్తయిన తర్వాత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 18న గంగాదేవి అమ్మవారి బోనాల ఉత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఆలయానికి వచ్చి భక్తిశ్రద్ధలతో జాతరను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు.

క్షయ వ్యాధిపై అవగాహన ఉండాలి


సమావేశంలో మాట్లాడుతున్న మండల వైద్యాధికారి అర్చన

కేతేపల్లి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): క్షయ వ్యాధిపై ఆశాలు, క్షేత్రస్థాయి వైద్య సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి కొండ్ర అర్చన సూచించారు. కేతేపల్లి పీహెచ్‌సీలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆశా కార్యకర్తలు, క్షేత్రస్థాయి వైద్య సిబ్బందికి క్షయ వ్యాధిని గుర్తించే సీవై పరీక్షల గురించి వివరించారు. అనంతరం వారికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్చన మాట్లాడుతూ గ్రామాల్లో క్షయ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించాలని అన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి రెండో వైద్యురాలు దివ్య, నకిరేకల్ టీబీ యూనిట్ అధికారి రామకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్లు మేరి, వెంకన్న, రోజారమణి, ఆయూష్ విభాగం ఫార్మసిస్టు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారంలో మహిళా ఓటర్లే అధికం

శాలిగౌరారం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం మండలంలో ఇటీవల ప్రకటించిన ఓటర్ల జాబితాలో పురుషుల కంటే 452 మంది మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. మండలంలో మొత్తం 40,852 మంది ఓటర్లు ఉండగా పురుష ఓటర్లు 20,200, మహిళా ఓటర్లు 20,652 మంది, థర్డ్ జెండర్ ముగ్గురు ఉన్నారు. మహిళా ఓటర్లు పురుష ఓటర్ల కంటే 452 మంది ఎక్కువగా ఉన్నారు. మండలంలో 24 గ్రామ పంచాయితీలకు గాను 7 గ్రామ పంచాయతీల్లో పురుష ఓటర్లు, 17 గ్రామ పంచాయితీల్లో మహిళా ఓట్లు ఎక్కువగా ఉన్నారు. మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్న గ్రామాలు ఈ కింది విధంగా ఉన్నాయి. ఉప్పలంచ, మనిమద్దె, తుడిమిడి, చిత్తలూరు, రామగిరి, శాలిలింగోటం, శాలిగౌరారం, జాలోనిగూడెం, భైరవునిబండ, ఆకారం, వల్లాల, అడ్లూర్, అంబారిపేట, మాదారం, వంగమర్తి, ఇటుకులపహాడ్, పెర్కకొండారంలో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. పురుష ఓటర్లు ఈ క్రింది గ్రామాల్లో ఉన్నారు. నూలగడ్డ కొత్తపెల్లి, గురజాల, తిరుమలరాయినిగూడెం, రామాంజపురం, తక్కళ్లపహాడ్, బందమీదిగూడెం, ఊట్కూరులో పురుష ఓటర్లు ఎక్కువగా ఉన్నారు.

కోళ్ల పెంపకందారులు జాగ్రత్తలు పాటించాలి


ఆకారం గ్రామంలో కోళ్ల ఫారంను పరిశీలిస్తున్న మండల పశువైద్యాధికారి శరణ్య

శాలిగౌరారం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కోళ్లకు వైరస్ ప్రబలి అనారోగ్యంతో అ ధిక సంఖ్యలో మృతి చెందుతున్నందున కోళ్ల పెంపకందారులు జాగ్రత్తలు పాటించాలని మండల పశు వైద్యాధికారి శరణ్య అన్నారు. శాలిగౌరారం మండలంలోని ఆకారం గ్రామంలో గల కోళ్లఫాంను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోళ్ల ఫాంలో, పెరటి కోళ్ల షెడ్లలో కోళ్లు పెంచుకొనే వారు ప్రతీరోజు శానిటైజేషన్, క్రిమిసంహారక మందులు పిచికారీ చేయాలని సూచించారు. అధికంగా కోళ్లు మృతి చెందితే తనకు సమాచారం ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. చనిపోయిన కోళ్లను చెరువులు, కుంటలు, బావులు, కాల్వలు, బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దని అన్నారు. చనిపోయిన కోళ్లను గుంత తీసి పూడ్చిపెట్టాలని ఆమె కోరారు.

దయానందాశ్రమంలో యోగా సాధన

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మహర్షి దయానంద ఆశ్రమంలో మౌన యోగా సాధన శిబిరం నిర్వహించనున్నట్లు ఆర్యసమాజ మాతాజీ గుంటూరు పద్మావతి తెలిపారు. వేద విదుషిమణి శ్రీజ్యోతి మాతాజీ ఆధ్వర్యంలో నేటి నుంచి ఆదివారం వరకు నిర్వహించే మౌన యోగా సాధన శిబిరానికి సభ్యులు తరలిరావాలని కోరారు. మౌన యోగా సాధనతో మానసిక ప్రశాంతత, సంపూర్ణారోగ్యం సిద్ధిస్తుందన్నారు. యోగా సాధనకు వచ్చే సభ్యులకు ఆశ్రమంలో భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఆలయాల్లో ఆధ్యాత్మిక సందడి

- పలు దేవాలయాల్లో కల్యాణాలు
- పలుచోట్ల వివిధ సేవలు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో బుధవారం రాత్రి స్వామివారి కల్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. గోపలాయపల్లి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆ ఆలయం జీర్ణోద్ధరణకు నోచుకోక మునుపు నార్కట్‌పల్లిలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఉత్సవ విగ్రహాలను గోపలాయపల్లి గుట్టపైకి పల్లకి సేవతో తీసుకెళ్లి కల్యాణోత్సవం చేసే ఆనవాయితీ ఉండేది. బ్రహ్మోత్సవాలు అనంతరం తిరిగి ఉత్సవమూర్తులను నార్కట్‌పల్లి ఆలయానికి చేర్చేవారు. కొత్త గుడి నిర్మాణంతో పాటు ఉత్సవ విగ్రహాలను కూడా ఏర్పాటు చేయడంతో అప్పటి నుంచి నార్కట్‌పల్లి ఆలయంలోని ఉత్సవ విగ్రహాలను గుట్టపైకి తీసుకెళ్లడం లేదు. అయితే గోపలాయపల్లి గుట్టపై తిరుకల్యాణం జరిగిన రోజే రాత్రి నార్కట్‌పల్లిలోని ఆలయంలో కల్యాణం నిర్వహించింది. భక్తుల సహకారంతో ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దోసపాటి ప్రసాద్, దూదిమెట్ల సత్తయ్య, స్రవంతివెంకన్న, ఐతరాజు రమేశ్, ఐతరాజు యాదయ్య, సామ కొండల్‌రెడ్డి, దోసపాటి విష్ణుమూర్తి, కోటయ్య, రఘు, బిక్షమయ్య, రవీందర్, శ్రీధర్ పాల్గొన్నారు.

● గోపలాయపల్లి వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం గరుడసేవను ఘనంగా నిర్వహించారు. కల్యాణమూర్తులైన రుక్మిణిసత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఉత్సవమూర్తులను అర్చకస్వాములు కారంపూడి కృష్ణమాచార్యుల బృందం గరుడవాహనంపై అధిష్టింపజేసి ఆలయ వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, ఎండోమెంట్ సహాయ కమిషనర్ భాస్కర్, దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


గరుడ వాహనసేవలో పాల్గొన్న ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, భక్తులు

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవం

కనగల్ మండలంలోని పగిడిమర్రి గ్రామంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం గోవిందాంబ వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. మామిడి తోరణాలు, మేళతాళాలు, సన్నాయి వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ కన్నులపండువగా జరిగింది. బత్తినోజు భూషణాచారి, భాగ్యమ్మ, కాంతాచారి,రాణి దంపతులు పట్టువస్త్రాలు, తలంబ్రాలను అందజేశారు. శుక్రవారం అగ్నిగుండాలు, అనంతరం గ్రామంలో ఉత్సవ విగ్రహాల ఊరేగింపుతో జాతర ముగుస్తుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు గోలి నర్సిరెడ్డి, జగాల్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి గ్రామపెద్దలు కేశవరెడ్డి, రవీందర్, మల్లేష్, సత్తయ్య, శేఖర్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాలస్వామి రథోత్సవం

నాంపల్లి మండల కేంద్రంలో రాధా రుక్మిణి వేణుగోపాల స్వామివారి రథోత్సవం గురువారం భక్తులు వైభవంగా నిర్వహించారు. ముందుగా కుంభం కృష్ణారెడ్డి, పున్న కోటయ్య, పెద్దిరెడ్డి మోహన్‌రెడ్డి దంపతులు దేవాలయం వద్ద స్వామివారికి ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం కోలాటాలు, డీజే, డప్పు చప్పుళ్లతో స్వామివారి రథోత్సవాన్ని చేపట్టారు. స్వామివారి రథాన్ని లాగడానికి యువకులు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో కత్తి రవీందర్‌రెడ్డి, పూల వెంకటయ్య, పానగంటి వెంకట య్య, నక్క చంద్రశేఖర్, సంగెపు గణేష్, పెద్దిరెడ్డి రాజు, గజ్జల శివారెడ్డి, బెల్లి సత్తయ్య, కమిశెట్టి పాండు, కోట రఘునందన్, నాగరాజు, కోటేష్, నాగరాజు, కిరణ్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


నాంపల్లిలో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

సీఎంకు లేఖ రాసినా అదే దుస్థితి

- సమస్యలను పరిష్కరించాలని ఉత్తరం రాసిన విద్యార్థులు
- ఏడాదైనా తీరని సమస్యలు



సీఎం రేవంత్‌రెడ్డికి ఉత్తరం రాసి చూపిస్తున్న విద్యార్థులు (ఫైల్)

తిప్పర్తి, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): అరకొర వసతులతో నడుస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాలు మారినా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. గత ప్రభుత్వ హయాంలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా కొన్ని పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధి చేశారు. కానీ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మండల వ్యాప్తంగా చేసిన కొన్ని పనులు అసంపూర్తిగానే మిగిలాయి. అదే విధంగా ప్రస్తుత అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా కొన్ని పనులు మా త్రమే పూర్తి చేశారు. తిప్పర్తి మండల పరిధిలోని మామిడాల గ్రామం జడ్పీ హైస్కూల్‌లో గతేడాది బాలికల మూత్రశాలలపై కప్పు లేదని తెలియజేస్తూ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విద్యార్థులు పోస్ట్‌కార్డులు రాశారు. తమ పాఠశాలలోని సమస్యలను లెటర్ ద్వారా పేర్కొన్నారు. కానీ ఇప్పటి వరకు ఆ సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికీ మండలంలోని మామిడాల, పజ్జూ రు, సైదిబావిగూడెం తిప్పర్తి, యాపలగూడెం వంటి పాఠశాలల్లో ప్రహరీ నిర్మాణాలు పూర్తి కాలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల లేమితో తమ పిల్లల భవిష్యత్తు ఎలా ఉంటుందోనని పలువురు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు చేపట్టే పనులకు పొంతన లేదని పలువురు విమర్శిస్తున్నారు.

సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

మండల వ్యాప్తంగా పాఠశాలల్లో ఉన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కారం అవుతాయి. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తాం

● పి.నర్సింహనాయక్, ఎంఈవో

బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

కట్టంగూరు, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి చట్టబద్ధత కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించడాన్ని తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం స్వాగతిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షు డు జోరిగల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కులగణనలో పాల్గొనని వారికి ఈ నెల 16 నుంచి 28వ తేదీ వరకు ప్రభుత్వం మరో అవకాశం ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలని, స్థానిక సంస్థల్లో కూడా ఏబీసీడీ వర్గీకరణ చేయాలని కోరారు. బీసీ సర్వే సంపూర్ణంగా పూర్తయిన తర్వాత కులాల వారీగా పూర్తి వివరాలు, ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితిపై స మగ్ర సమాచారం ప్రజల ముందు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నోముల వెంకటేశ్వర్లు, నాయకులు నోముల శ్రీనివాస్, నోముల ఆంజనేయులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాంరెడ్డిపల్లిలో బోనాల పండుగ

మర్రిగూడ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): గౌడల ఆరాధ్య దైవమైన సురమాంబకం రమహేశ్వరస్వామికి ఘనంగా బోనాలు సమర్పించారు. మండలకేంద్రంలోని కంఠ మహేశ్వరస్వామికి ఆలయ బ్రహోత్సవాల్లో భాగంగా గురువారం కల్యాణం నిర్వహించి మహిళ భక్తులు ప్రత్యేక బోనాలు సమర్పించారు. డప్పు చప్పుళ్లతో మహిళలు గ్రామంలో ఊరేగింపులతో దేవాలయానికి వెళ్లారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. మహిళలు అమ్మవారికి నైవేద్యం, బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణను అలవరుచుకోవాలి


నల్లగొండ పట్టణంలోని మాధవనగర్‌లో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఎంఈవో అరుంధతి, ఉపాధ్యాయులు

నల్లగొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణను అలవరుచుకోవాలని ఎంఈవో కత్తుల అరుంధతి అన్నారు. జిల్లా కేంద్రంలోని జీపీఎస్ మాధవ్‌నగర్ పాఠశాలలో గురువారం నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న సమస్యలు, సాధక బాధకాలను కూడా తెలుసుకోవాలన్నారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించుకోవడానికి స్వపరిపాలన, పరిపాలన దినోత్సవాలు దోహదపడతాయని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆమె బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఆర్.వెంకటరమణ, ఉపాధ్యాయులు కె.మమత, సాయికుమార్, అన్సారీ, పాఠశాల కమిటీ చైర్మన్ రమణ, కాంప్లెక్స్ హెచ్‌ఎం పద్మకుమారి, సీఆర్‌పీ మానస పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: మండలంలోని అమ్మనబోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, అధికారుల పాత్రల్లో విద్యార్థులు తమ ప్రతిభను చూపారు. తరగతి గదుల్లో విద్యార్థులు పాఠాలు బోధిస్తూ ఉపాధ్యాయులను మరిపించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కావేరి, అనురాధ, శ్రీదేవి, లక్ష్మారెడ్డి, శారద, సుజాత, లక్ష్మమ్మ, పారిజాత, లింగయ్య, విజయ్‌కుమార్, నుస్రత్‌సుల్తానా పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్: నల్లగొండ మండలంలోని పెద్దసూరారం జడ్పీ హైస్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు అధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించి, వారికి బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాధాకిషన్, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్, సత్యబాబు సరోజినిదేవి, జ్ఞానేశ్వర్‌చారి, ఎన్.రమేష్, యాదయ్య, సఫియా బేగం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


అమ్మనబోలు జడ్పీహెచ్‌ఎస్‌లో స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

- ఎంపీడీవో మాధవరెడ్డి


గట్టుప్పల్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎంపీడీవో మాధవరెడ్డి

గట్టుప్పల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంతో పాటు పలు గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో మాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ వేసవి కాలంలో నిరంతరం తాగునీటి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఇంటి పన్నులు 100 శాతం వసూలు చేయాలని, నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


నీటి ఎద్దడి నివారణకు భాగస్వాములు కావాలి

మర్రిగూడ: నీటిఎద్దడి నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నీటిని వృథా చేయకుండా వాడుకోవాలని ఎంపీడీవో మున్నయ్య అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో ముత్యాలమ్మ దేవాలయం వద్ద కాలనీవాసులకు నీటి నిర్వహణపై అవగాహన నిర్వహించారు. వేసవి కాలం ప్రారంభమైనందున నీటిపై ప్రభావం పడనుందని, ప్రజలు గమనించి నీటిని వృథా చేయకుండా వాడుకోవాలని సూచించారు. అవసరాలకు మాత్రమే వాడుకొని నీటి ఎద్దడిని నివారించాలన్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నీటి ఎద్దడి నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. 18 గ్రామపంచాయతీల పరిధిలోని 24 ఆవాస గ్రామాల్లో 13,146 గృహాలను సందర్శించినట్లు ఆయన తెలిపారు. మంచినీటిని వృథా చేయవద్దని మిషన్ భగీరథ ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో నేటితో ముగిసిందన్నారు. మర్రిగూడ కార్యదర్శి యూసుఫ్, లక్ష్మీ, రాజేష్, నజీరా తదితరులు ఉన్నారు.

చినమాదారంలో ఆంగ్ల భాషా దినోత్సవం

కనగల్, ఫ్రిబవరి 13:(ఆంధ్రజ్యోతి) మండలంలోని చిన మాదారం హైస్కూల్‌లో సరోజినీనాయుడు జయంతిని పురస్కరించుకుని గురువారం ఆంగ్లభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరోజినీనాయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, స్టోరీ రైటింగ్, ఇన్విటేషన్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎజాజ్, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, మధుసూదన్, విజయ, ఉమాదేవి, సైదమ్మ, విజయ్ పాల్గొన్నారు.


సరోజినీనాయుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీచర్లు



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బరిలో 19 మంది

- ముగ్గురు అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ
- ముగిసిన నామినేషన్ల ప్రక్రియ
- ఈ నెల 27న పోలింగ్ అధికారుల ఏర్పాట్లు

బరిలో ఉన్న అభ్యర్థులు..

1.పులి సర్వోత్తమ్ రెడ్డి
2.లింగిడి వెంకటేశ్వర్లు
3.అర్వ స్వాతి
4.అలుగుబెల్లి నర్సిరెడ్డి
5.కంటి సాయన్న
6.పోలిపాక వెంకటస్వామి
7.గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి
8.పన్నాల గోపాల్‌రెడ్డి
9.యేలె చంద్రమోహన్
10.చాలిక చంద్రశేఖర్
11.జంగిటి కైలాసం
12.జె.శంకర్
13.తలకోల పురుషోత్తంరెడ్డి
14.తాటికొండ వెంకటరాజయ్య
15.దామెర బాబురావు
16.పింగిలి శ్రీపాల్‌రెడ్డి
17.పూల రవీందర్
18.బంక రాజు
19.యస్.సుందర్‌రాజ్



నల్లగొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వరంగల్-ఖమ్మం -నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించి గురువారం నామినేషన్ల ఉపసంహరణ ముగిసింది. మొత్తం 22 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోగా 19 మంది బరిలో నిలిచారు. ఈ నెల 2వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా, గురువారంతో నామినేషన్ల ప్రక్రియ ముగిసింది.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల్లో మొత్తం 12 జిల్లాలు ఉన్నాయి. ఉపాధ్యాయ నియోజకవర్గంలో మొత్తం 24,905మంది ఓటర్లు ఉన్నారు. నియోజకవర్గంలో మొత్తం 191 మండలాలు ఉండగా, అధికారులు 200 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఈనెల 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. అందుకు అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. మార్చి 3న నల్లగొండ జిల్లా కేంద్రంలో ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు.

నామినేషన్లను ఉపసంహరించుకున్నది వీరే..

1.గంగిడి కోటిరెడ్డి
2.కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి
3.బండ నాగరాజు

ఉత్కంఠ పోరే..

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సీటు దక్కించుకోవడమే లక్ష్యంగా ఉపాధ్యాయ సంఘాలు హోరాహోరీగా

మిగతా 7వ పేజీలో...

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటించాలి

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి



సమావేశంలో మాట్లాడుతున్న నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, చిత్రంలో జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్, ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అనంతరం బరిలో ఉన్న అభ్యర్థులు, వారి ఏజెంట్లతో కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. అభ్యర్థులు పాఠశాల సమయాల్లో ప్రచారం చేయడం నిషిద్ధమని, ఇతర ప్రచార అనుమతుల కోసం నియోజకవర్గం పరిధిలో ఉండే ఆయా జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొత్తం నియోజకవర్గానికి సంబంధించిన అనుమతులను నల్లగొండ ఆర్వో వద్ద తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వాహనాలు, ర్యాలీలకు సంబంధించిన అనుమతులు ఆయా జిల్లాల్లో తీసుకోవాలని సూచించారు. పోలింగ్ ఏజెంట్ల నియామకం, కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు సమర్పించాలని, గుర్తింపు కార్డులకు ఫొటోలను వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ నెల 10న ప్రచురించిన ఓటరు జాబితా ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లు 25,797 మంది ఉన్నారని తెలిపారు. నల్లగొండ సమీపంలోని ఆర్జాలబావి వద్ద ఉన్న గోదాంలో స్ట్రాంగ్ రూమ్‌తో పాటు, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికకు పటిష్ఠ బందోబస్తు

ఎమ్మెల్సీ ఎన్నికకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. అభ్యర్థులు ర్యాలీలు, సమావేశాలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. అలాగే ప్రచార వాహనాలకు సైతం అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల ఏజెంట్లుగా ఎలాంటి నేరచరిత లేని వారిని ఎంపిక చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు వారి వద్ద ఉన్న లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేయాలని, ఎన్నికల నిబంధనల ప్రకారం ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు లౌడ్ స్పీకర్లకు అనుమతి ఉంటుందన్నారు. కౌంటింగ్ సందర్భంగా మూడంచెల భద్రత ఉంటుందని, సీసీ టీవీ కెమెరాల నిఘాలో కౌటింగ్‌ను పర్యవేక్షిస్తామన్నారు. అదనపు కలెక్టర్ జే.శ్రీనివాస్ మాట్లాడుతూ, కరపత్రాలు, వాటి నియమ నిబంధనలు, అలాగే మీడియా సర్టిఫికేషన్ కమిటీ ద్వారా తీసుకునే అనుమతులను వివరించారు. ప్రతి అభ్యర్థి ఎన్నికల నియమాలని తప్పకుండా పాటించాలని, లేదంటే చర్యలుంటాయని తెలిపారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా 25 టేబుళ్లు ఏర్పాటు చేస్తామని, ప్రతి అభ్యర్థి ఒక ఏజెంట్‌ను ఒక టేబుల్‌కు నియమించుకోవాలని సూచించారు.



ప్రేమంటే.. ఏమిటంటే

ప్రేమ.. ఈ అనుభూతి ప్రతి ఒక్కరి జీవితంలో ఏదో సమయంలో మధురమైన జ్ఞాపకాలను అందించే ఉంటుంది. ప్రేమలో మునిగితే ఆకలి, నిద్దుర, మరే ఇతర విషయాలపై ధ్యాస కూడా పెట్టలేని జంటలు, వారి ప్రపంచంలో వారే ఊగిసలాడుతుంటారు. తొలి చూపులోనే మనసులు కలిసి, ఒకరికొకరు విడిచి ఉండలేని ఊహల్లో ప్రేమ పక్షులు విహరిస్తూ.. పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నవారు కొందరైతే.. వారిని ఎదురించి ఒక్కటైన వారు మరికొందరు. ఉదయం గుడ్‌మార్నింగ్ నుంచి రాత్రి గుడ్‌నైట్ వరకు విషెస్ చెప్పుకుంటూ రోజులను క్షణాల్లాగా గడిపేస్తోంది నేటి యువత. తను ప్రేమించిన వారి కోసం ఎంత వరకైనా వెళ్లేందుకు సిద్ధమవుతున్న జంటలు ప్రాణాలు తీసుకోవడానికైనా, ప్రాణాలు తీయడానికి వెనుకాడడం లేదు. దీంతో కొందరి జీవితాల్లో ప్రేమ ఓ విషాధగీతంలా ముగుస్తోంది. అయితే జిల్లాలో పలువురు ప్రజాప్రతినిధులు ప్రేమ వివాహాలు చేసుకున్నారు. నేడు ప్రేమికుల దినోత్సవం సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' వారిని పలుకరించగా పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు..

6

పసిడి ధర పెరుగు

బంగారం ధరలు భగభగమంటున్నాయి. రోజు రోజుకూ పెరుగుతున్న పసిడి ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏదైనా కార్యాలకు బంగారు ఆభరణాలు చేయించుకోలేని పరిస్థితి నెలకొంది. అంతర్జాతీయ మార్కెట్‌లో పెద్ద ఎత్తున ఆటుపోట్లు చోటు చేసుకున్నాయి. షేర్ మార్కెట్‌లో ఎత్తుపల్లాలు, క్రూడాయిల్ ధరలు పెరగడం, డాలర్ రేటు పెరగడంతో విదేశాల నుంచి బంగారం దిగుమతులు తగ్గిపోయాయి. దీంతో బంగారం ధరలు అమాంతం పెరిగాయి.



- తులం బంగారం ధర రూ.88వేలకు పైనే

(ఆంధ్రజ్యోతి-సూర్యాపేట కలెక్టరేట్, మోత్కూరు)

రెండు, మూడు నెలల క్రితం 24క్యారెట్ల తులం బంగారం రూ.70వేల నుంచి రూ.75వేల ధర పలికింది. ప్రస్తుతం రెండు రోజులుగా ధరల్లో వ్యత్యాసాలు కనబడుతున్నాయి. తులం బంగారం ధర రూ. 88,500గా విక్రయాలు జరుగుతున్నాయి. అసలే ఫిబ్రవరి నెల నుంచి మంచి ముహూర్తాలు ఉండడంతో ఎక్కువగా శుభకార్యాలు జరుగుతున్నాయి. శుభకార్యాలు నిర్వహించుకునే వారికి పెరిగిన బంగారం ధరలు అదనపు ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. గతంలో సామాన్యులు బంగారాన్ని పెద్దగా కొనుగోలు చేయలేకున్నా ప్రస్తుతం ధనవంతులు కూడా బంగారాన్ని కొనలేని పరిస్థితి నెలకొంది. ఆరు నెలల క్రితం తులం బంగారం ధర రూ.60వేల నుంచి రూ.65వేలు ఉండగా వారం క్రితం రూ.80వేలకు చేరింది. ఆ తర్వాత రెండు రోజుల్లో తులం బంగారం ధర రూ.85వేల నుంచి ప్రస్తుతం రూ.88వేలకు పైకి చేరింది. బంగారం ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

తులం బంగారం ధర రూ.88,500

ప్రస్తుతం తులం బంగారం ధర రూ.88,500కు చేరింది. మూడు నెలల క్రితం తులం బంగారం ధర రూ.70వేల నుండి రూ. 75వేల వరకు ఉంది. ఈ మధ్యలోనే తులం బంగారానికి రూ.15వేలకు పైగా పెరిగింది. గతంలో ఎన్నడూ ఇంతపెద్ద మొత్తంలో బంగారం ధరలు పెరగలేదు.

పెళ్ళిళ్ల సీజన్ కావడంతో..



వివాహాది శుభకార్యాలు ప్రారంభంకావడంతో బంగారం ధరలు పెరుగుతుండడంతో పేద, మధ్య తరగతి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. బంగారంతోపాటు వెండి ధరలూ పెరుగుతున్నాయి. గత నవంబరులో కిలో వెండి రూ.94,700, డిసెంబరులో 95,500, జనవరిలో 96,700 ఉండగా ఈ నెల 13న రూ.99,500 లకు చేరింది. ఇలా వెండి, బంగారం ధరలు విపరీతంగా పెరుగుతుండటంతో పేద, మధ్య తరగతి కటుంబాల వారు ఆడ పిల్లల పెళ్ళిళ్ల చేయడానికి నానా తంటాలు పడుతున్నారు. కనీసం పుస్తెల తాడు చేయించాలన్నా రెండు తులాలు (20గ్రాములు) బంగారం అవసరమవుతుంది. తరుగు..

(మిగతా 7వ పేజీలో..)

తగ్గిన విక్రయాలు

పెరిగిన బంగారం ధరలతో విక్రయాలు తగ్గాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 1000కి పైగా జ్యూవెలరీ దుకాణాలు ఉన్నాయి. ఈ దుకాణాల్లో ప్రతీ రోజు సుమారు 15కిలోలకు పైగా బంగారం విక్రయాలు జరుగుతుంటాయి. పెరిగిన ధరల కారణంగా విక్రయాలు సగానికి పడిపోయాయి. దీంతో బంగారాన్ని వ్యాపారులు కూడా నిల్వ ఉంచడంలేదు. వినియోగదారుల ఆర్డర్ల మేరకు మాత్రమే వ్యాపారులు అప్పటికప్పుడు బంగారాన్ని కొనుగోలు చేసి ఆభరణాలు చేయిస్తున్నారు. పసిడి మార్కెట్‌లో ఒక్కొక్కసారి ధరలు తగ్గడం, పెరగడం జరుగుతుంటాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని వ్యాపారులు ముందస్తుగా కొనుగోలు చేయడంలేదు.



బంగారం కొనలేకపోతున్నాం



మాది రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం. మాకు వ్యవసాయ భూమిలేదు. నేను, నాభర్త కూలిపనులకు వెళ్లి కుటుంబాన్ని పోషించుకుంటున్నాం. మాకు ఒక కుమారుడు, ఒక కుమార్తె. కుమార్తె వివాహం నిశ్చయమైంది. త్వరలోనే వివాహం చేయాలి. బంగారం ధర చూస్తే చుక్కలనంటుతోంది. అమ్మాయిని ఉత్త చేతులతో పంపలేక కనీసం పుస్తెల తాడు అయినా చేయిద్దామంటే సుమారు రూ.రెండు లక్షలు అవుతుందంటున్నారు. అమ్మాయిని బోసిమెడతో పంపలేను, బంగారం కొనేంత ఆర్థిక స్థోమత లేదు. ఏం చేయాలో పాలుపోవడంలేదు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మీ పథకంలో రూ.1,00,116తోపాటు తులం బంగారం ఇచ్చి మాలాంటి పేద కుటుంబాలను ఆదుకోవాలి.

ఋషిపాక లావణ్య, వ్యవసాయ కూలి, పనకబండ, మోత్కూరు మండలం



డబుల్ బెడ్‌రూంల స్వాధీనానికి వచ్చిన లబ్ధిదారులు

డబుల్ బెడ్‌రూంల స్వాధీనానికి యత్నం

- తహసీల్దార్, పోలీసుల హామీతో విరమణ

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) 13: లాటరీ విధానంలో ఎంపికైన లబ్ధిదారులు డబుల్‌బెడ్‌రూం ఇళ్లను స్వాధీనం చేసుకునేందుకు గురువారం యత్నించారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇవ్వలేమని, కోడ్ ముగిశాక కేటాయిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో వారు స్వాధీన యత్నాన్ని విరమించారు. నల్లగొండ పట్టణం కలెక్టరేట్ వెనుక డబుల్ బెడ్‌రూం ఇళ్లను నిర్మించిన అధికారులు వాటికి లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేశారు. అయినా లబ్ధిదారులకు ఆ ఇళ్లను స్వాధీనపరచలేదు. దీంతో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని లబ్ధిదారులు సుమారు 200 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను స్వాధీనం చేసుకునేందుకు యత్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు, తహసీల్దార్ పి.శ్రీనివాస్ అక్కడికి చేరుకొని లబ్ధిదారులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని, ఈ నేపథ్యంలో ఇళ్ల కేటాయిస్తూ ప్రొసీడింగ్స్ ఇవ్వలేమని, ఎన్నికలు ముగిశాక మార్చి 10వ తేదీ తరువాత ఇస్తామని హామీ ఇచ్చారు. మార్చి నాటికి ప్రొసీడింగ్స్ ఇవ్వకుంటే తహసీల్దార్ కార్యాలయం ఎదుట లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో కలిసి ధర్నా చేస్తామని డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పోరాట సాధన కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ హెచ్చరించారు. తహసీల్దార్ హామీ మేరకు లబ్ధిదారులు ఇళ్ల స్వాధీన యత్నాన్ని విరమించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎండి.సలీం, సత్తయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

తలుపులు మూసేశారేంటి?

డిండి పీహెచ్‌సీ సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం



డిండి ప్రాథమిక వైద్యశాల ఏఎన్‌ఎంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

డిండి, దేవరకొండ, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): రోగులకు అందుబాటులో ఉండి 24 గంటలు వైద్య సేవలు అందించాల్సిన ఆస్పత్రి తలుపులు మూసేశారేంటి అని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రాత్రి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలను ఆమె తనిఖీ చేశారు. 24 గంటలు వైద్యసేవలు అందించాల్సిన ఆస్పత్రి మూసి ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ గదికి తాళం వేసి ఉండడంతో తెరిపించారు. తనిఖీ సమయంలో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో నైట్ డ్యూటీ ఏఎన్‌ఎంను పిలిపించారు. ఏఎన్‌ఎం, నైట్ వాచ్‌మెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. నైట్ వాచ్‌మెన్‌ను విధుల నుంచి తొలగించడంతోపాటు, సిబ్బందికి మెమోలు జారీచేశారు.

అనంతరం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను తనిఖీ చేశారు. ఐదో తరగతి బాలికలకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. కొందరు విద్యార్థులు ఇంగ్లీష్ పదాలు తప్పుగా రాసినా, వారు ప్రయత్నించేందుకు ముందుకు వచ్చారని అందరినీ ఉత్సాహపరిచారు. పిల్లలపై తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుంటారని, చదువులో రాణించాలని సూచించారు. చదువుకుంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. పాముకాటుకు గురైన విద్యార్థి వివరాలు ప్రిన్సిపాల్‌ను అడగ్గా, ఏదో కీటకం కుట్టినట్టు డాక్టర్లు నిర్ధారించారని, అది పాముకాటు కాదని ఆయన వివరించారు. గురుకుల పాఠశాలలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని, మురుగునీరు బయటికి వెళ్లకుండా నిల్వ ఉంటోందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వెంటనే మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి ఉన్నారు.

అదేవిధంగా దేవరకొండ ప్రాంతీయ ఆస్పత్రిని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆ సమయంలో డ్యూటీ డాక్టర్లు అందుబాటులో ఉండగా, అక్కడే రోగులతో మాట్లాడి వారి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ రవిప్రకాష్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి ఉన్నారు.

మొక్కలు ఎండిపోకుండా చూడాలి

డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి

మాడ్గులపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): వేసవి కాలంలో నర్సరీల్లో నాటిన మొక్కలు ఎండిపోకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు నీటిని అందించాలని డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నర్సరీని ఆయన తనిఖీచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వేసవిలో నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అందుకు గ్రీన్ నెట్ ఏర్పాటు చేయాలని, ఎండిన మొక్కలను తొలగించి తిరిగి విత్తనాలను నాటి అవి పెరిగేలా చూడాలని సూచించారు. నర్సరీలో మొక్కలు ఎండిపోతే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట ఏపీవో శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఖాసీం, తదితరులు ఉన్నారు.



మాడ్గులపల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ పీడీ శేఖర్‌రెడ్డి

మూసీ రెండో విడత

నీటి విడుదల నిలిపివేత

- 23 నుంచి ఆయకట్టుకు మూడో విడత •7లో..

పాతగుట్టలో

బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి

స్వయంభువులకు అష్టోత్తర శతఘటాభిషేకం



పాతగుట్ట ఆలయంలో మహాకుంభ కలశాన్ని తీసుకువస్తున్న ప్రధానార్చకుడు లక్ష్మీనరసింహాచార్యులు •7లో..

అప్పులు తీర్చేందుకు

ఆప్తురాలి హత్య

చోరీ చేసిన సొత్తుతో ఈఎంఐ చెల్లింపు •7లో..

రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

దేవరకొండ, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): దేవరకొండ మున్సిపాలిటీలో శంకుస్థాపన చేసిన రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలని బీజేపీ పట్టణాధ్యక్షుడు వస్కుల సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. కాలనీల రోడ్లు గుంతలమయమై ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. శంకుస్థాపనలు చేసి రోజులు గడుస్తున్నప్పటికి పనులు ప్రారంభించలేదని వివరించారు. అధికారులు చర్యల తీసుకోవాలని కోరారు.

పెద్దగట్టు జాతర రోజున సెలవు ప్రకటించాలి

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి) :పెద్దగట్టు జాతర ఈ నెల 17న ప్రభుత్వం సెలవు దినంగా యాదవ సంఘ నాయకుడు చేగొండి మురళీయాదవ్ కోరారు. సెలవు ప్రకటిస్తే భక్తులు పిల్లలతో కలిసి జాతరకు తరలివస్తారన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు లింగయ్య, నాగేశ్వరరావు, సురేష్, అంజి, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మార్కెట్ యార్డుల నిర్వహణ అస్తవ్యస్తం

● ఇబ్బందులు పడుతున్న స్థానికులు ● పట్టించుకోని అధికారులు

మిర్యాలగూడ పట్టణంలోని పాత, కొత్త వ్యవసాయ మార్కెట్‌యార్డులు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా గా మారాయి. ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో వాటి నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది.
(ఆంధ్రజ్యోతి-మిర్యాలగూడ రూరల్)

రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే సాకుతో మిర్యాలగూడలో దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన పాత వ్యవసాయ మార్కెట్‌యార్డును కొత్తగా నిర్మించిన అవంతీపురంలో మార్కెట్‌ను నిర్మించి అక్కడికి తరలించారు. దీంతో పాత మార్కెట్‌యార్డు నిర్మానుష్యంగా దర్శనమిస్తుంది. కొత్త మార్కెట్‌యార్డు ప్రారంభం అనంతరం ధాన్యాన్ని మిల్ పాయింట్లలో కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వ ఆదేశాలు రావడంతో పచ్చి ధాన్యాన్ని నేరుగా మిల్ పాయింట్ల వద్దే కొనుగోలు చేస్తుండడంతో వ్యవసాయ మార్కెట్‌లో క్రయవిక్రయాలు సాగక నిర్మానుష్యంగా మారాయి. ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్‌యార్డులో కేవలం పీఏసీఎస్, సివిల్ సప్లయ్ కొనుగోలు మాత్రమే సీజనల్‌వారీగా నిర్వహిస్తుండడంతో ప్రతి సీజన్‌లో 45రోజులు మాత్రమే రైతులు, కూలీలతో మార్కెట్ సందడిగా సాగుతుంది. మిగిలిన సమయాల్లో నిర్మానుష్యంగా దర్శనమిస్తుంది.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా

అవంతీపురం వ్యవసాయ మార్కెట్ యార్డులోనే కార్యకలాపాలు సాగిస్తుండడంతో పాత మార్కెట్ యార్డు అస్తవ్యస్తంగా మారింది. పాత వ్యవసాయ మార్కెట్‌ను ఫ్రూట్ మార్కెట్‌గా మారుస్తామని లేదా గణేష్‌మార్కెట్‌లోని షాపులను, కూరగాయల మార్కెట్‌ను పాత మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేస్తామని ఉన్నతాధికారులు, అప్పటి పాలకులు ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలిపోయాయి. దీంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. పాత వ్యవసాయ మార్కెట్‌యార్డులోనే రూరల్ పోలీస్‌స్టేషన్ కొనసాగుతున్నప్పటికీ యార్డు వెనుక భాగంలో కొందరు యవకులు మత్తు పదార్థాలను ఉపయోగిస్తూ ఆ ప్రదేశాల్లో సంచరిస్తున్నా సంగతి అధికారులకు, పాలకులకు తెలిసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి. పాత మార్కెట్ యార్డులో రహదారులు కంపచెట్లతో కూరుకు పోయాయి. పట్టణంలోని వివిధ కాలనీలకు చెందిన మత్తు పదార్థాల వినియోగదారులు అర్ధరాత్రి వరకు సంచరిస్తుండడం పట్ల స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

అవంతీపురంలోనూ ఇదే తంతు...


అవంతీపురం మార్కెట్‌యార్డులో కూలిపోయిన ప్రహరీ

కొత్తగా నిర్మించిన అవంతీపురం మార్కెట్‌యార్డులో ప్రస్తుతం ఇదే తరహా పరిస్థితి దాపురించిందని స్థానికులు పేర్కొంటున్నారు. కొత్త వ్యవసాయ మార్కె ట్ యార్డులో అధికారుల కార్యాలయం అందంగా, ఆధునికీకరణగా ముస్తాబు చేసు కుంటున్నారే తప్పా మార్కెట్‌యార్డులో ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు అధికారులు కనీసం ప్ర యత్నించకపోవడం దురదృష్టకరం. వారంలో శని, మంగళవారం జిల్లాలోనే పేరు గాంచిన సంతగా ఇక్కడ క్రయ విక్రయాలు సాగుతుం టాయి. ఈ సందర్భాల్లో సం తలో వచ్చే ఆదాయంతో కనీస సౌకర్యాలు చేపట్టాల్సి ఉన్న ప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తు న్నారే తప్పా సంతలో రైతుల, వ్యాపారుల, పశువుల అవసరాలకు అనుగుణంగా చేప ట్టాల్సిన సౌకర్యాలు చేపటకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా మార్కెట్ యార్డు షెడ్డుల్లో నిల్వ చేసిన ధాన్యం బస్తాలు రాత్రి వేళల్లో దొంగతనానికి గురవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గోదాముల పక్కనే ఉన్న ప్రహరీని కూల్చివేసి ఆ ప్రదే శంలో మద్యం, గంజాయి, ఇతర మత్తుపదార్థాలు సేవిస్తూ మార్కెట్ సిబ్బందిని సైతం బెదిరించే స్థాయి లో సంచరిస్తున్నట్లు తెలిసింది. మార్కెట్ యార్డుల్లో జరుగుతున్న కార్యాకలాపాలపై అధికారులు నిఘా పెట్టే విధంగా కనీసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయ లేదు.


మిర్యాలగూడ పాత మార్కెట్‌యార్డులో పెరిగిన కంపచెట్లు

పోలీసులకు సమాచారం అదిస్తా

మార్కెట్‌యార్డుల్లో చోటు చేసుకుంటున్న సంఘటనలు ఇప్పటివరకు మా దృష్టికి రాలేదు. పాత మార్కెట్‌యార్డులో మా సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి పర్యవేక్షిస్తున్నారు. అవంతీపురం మార్కెట్‌యార్డులో 24 గంటల పర్య వేక్షణ ఉండేలా వాచ్ మన్‌ను ఏర్పాటు చేశాం. మార్కెట్లలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందిస్తా.

- వెంకటేశం, మార్కెట్ కార్యదర్శి, మిర్యాలగూడ

పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శన


చింతపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సుజాత

చింతపల్లి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు సంబం ధించి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పోలింగ్ కేంద్రాల జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులతో ప్రత్యేక సమావేశమయ్యారు. అనంతరం ఎంపీడీఓ సుజాత మాట్లాడుతూ....కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ జాబితాను సిద్ధం చేశామని ఓటు హక్కు వినియోగంచుటకు పోలింగ్ కేంద్రాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, బీజేపీ నాయకులు వెన్నం శేఖర్, పోలె వెంకటయ్య, ఉడుకుంట్ల రాములు పాల్గొన్నారు.

రథం నిర్మాణ పనులు ప్రారంభం


రథ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని రైల్వే కాలనీ దత్తాశ్రమంలో రథ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం దత్తాత్రేయుడికి అభిషేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులతో కలిసి రథ నిర్మాణ పనులు అంకురార్పణ చేశారు. మహిమ గల ఆలయంగా పేరొందుతున్న దత్తాశ్రమంలో రథ నిర్మాణానికి భక్తులు సహకరించాలని కమిటీ సభ్యు లు కోరారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్య క్షుడు ప్రతాప్, మట్టయ్య, జానకీరాములు, భాగ్యలక్ష్మి, పద్మ, రవి, అంజి బాబు తదితరులు పాల్గొన్నారు.

వ్య.కా.స సభ్యత్వ నమోదు


ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఆనంద్

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండల లోని పెండ్లి పాకల గ్రామంలో గురువారం వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ ఉపాధి హామీ లో ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మానిటరింగ్ సిస్టమ్) ద్వారా పని ప్రదేశంలో కూలీల ఫొటోలు స్మార్ట్ ఫోన్స్ ద్వారా మేట్ మస్టర్ అప్లోడ్ చేస్తేనే వేతనాలు బ్యాంక్ అకౌంట్‌లో వస్తాయని, ఇది చట్టవ్యతిరేక మైందని అన్నారు. ఉపాధి కూలీలకు రోజు కూలి రూ.600 చెల్లించాలని, క్యూబిక్ మీటర్ విధానం, ఎన్ఎంఎంఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కావలి కృష్ణయ్య, కూలీలు సైదమ్మ, కడారి నారయ్య, కె. లక్ష్మమ్మ, ఊరె ఈదమ్మ పాల్గొన్నారు.

జాతీయ స్కాలర్ షిప్‌కు 'ఆదర్శ'విద్యార్థులు


ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థులు

నిడమనూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అందించే నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్)నకు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన అల్లేటి దీక్షిత, ఆడోజు కమల్, రావిళ్ల రేవంత్‌చౌదరి, గంగుల శ్రీనాథ్ 8వ తరగతి చదువుతున్నారు. పోటీ పరీక్షలో ఉత్తమ ప్రతిభ చూపి ఉత్తీర్ణులయ్యారు. ఈ నలుగురికి 9వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఏడాదికి రూ.12 వేల చొప్పున కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనం అందనుంది. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల, సిబ్బంది అభినందించారు.

కోళ్ల పెంపకందారులు జాగ్రత్తలు పాటించాలి


ఆకారం గ్రామంలో కోళ్ల ఫారంను పరిశీలిస్తున్న మండల పశువైద్యాధికారి శరణ్య

శాలిగౌరారం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): కోళ్లకు వైరస్ ప్రబలి అనారోగ్యంతో అ ధిక సంఖ్యలో మృతి చెందుతున్నందున కోళ్ల పెంపకందారులు జాగ్రత్తలు పాటించాలని మండల పశు వైద్యాధికారి శరణ్య అన్నారు. శాలిగౌరారం మండలంలోని ఆకారం గ్రామంలో గల కోళ్లఫాంను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోళ్ల ఫాంలో, పెరటి కోళ్ల షెడ్లలో కోళ్లు పెంచుకొనే వారు ప్రతీరోజు శానిటైజేషన్, క్రిమిసంహారక మందులు పిచికారీ చేయాలని సూచించారు. అధికం గా కోళ్లు మృతి చెందితే తనకు సమాచారం ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. చనిపోయిన కోళ్లను చెరువులు, కుంటలు, బావులు, కాల్వలు, బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దని అన్నారు. చనిపోయిన కోళ్లను గుంత తీసి పూడ్చిపెట్టాలని ఆమె కోరారు.

మాజీ ఎంపీటీసీ గోవింద్ యాదవ్‌కు నివాళి


మాజీ ఎంపీటీసీ గోవింద్ యాదవ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్

పెద్దఅడిశర్లపల్లి, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లాపురం గ్రామానికి మాజీ ఎంపీటీసీ గుండాల గోవింద్ యాదవ్ ఇటీవల మృతి చెందారు. గురువారం గ్రామంలో జరిగిన దశదినకర్మలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఎల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కు టుంబ సభ్యులను పరామర్శించారు. గోవింద్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, అఖిలభారత యాదవ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్, మాజీ ఎంపీటీసీ నారాయణ నాయక్, బొల్లు గోవింద్, శంకర్, వాగ్య కొండల్ పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండలంలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన ఓ పత్రిక విలేకరి మొహినుద్దీన్ తండ్రి షేక్ మహబూబ్ మృతి చెందారు. ఎమ్మెల్యే బాలునాయక్ గురువారం షేక్ మహబూబ్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి


వేములపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న సైదానాయక్

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక శ్రీ క్రాంతి కళాశాలలో గురువారం నిర్వహించిన సంఘం 6వ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటా యించి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. కొండమల్లేపల్లిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కె.ధాని యల్, నేర్లపల్లి జైచరణ్‌తో పాటు 16 మంది కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, సిద్దు, విజయ్, శివ సాయి, మురళి, త్రిష, శైలేజా, పూజ, దేనిష్, శరత్, రాము పాల్గొన్నారు.

● వేములపల్లి : మండల కేంద్రంలో గురువారం ఎస్ఎఫ్ఐ మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం డివిజన్ కార్యదర్శి సైదానాయక్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా మాతంగి కార్తిక్, పుట్ట సంపత్ ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, పతాని శ్రీను, సైదులు పాల్గొన్నారు.

● చింతపల్లి :విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజన వసతి కల్పిం చాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని డిప్యూటీ డైరెక్టర్ గురు ప్రసాద్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సం ఘం జిల్లా సహాయ కార్యదర్శి బూడిగ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో అంజయ్య, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఆశ్రని, సంఘం డివిజన్ అధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్, నేరలపల్లి చరణ్, గణేష్, బ్రహ్మం పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

● మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్

కట్టంగూరు, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి చట్టబద్ధత కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించడాన్ని తెలంగాణ మేదరి మహేం ద్ర సంఘం స్వాగతిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షు డు జోరిగల శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కులగణనలో పా ల్గొనని వారికి ఈ నెల 16 నుంచి 28వ తేదీ వరకు ప్రభుత్వం మరో అవకాశం ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలని, స్థానిక సంస్థల్లో కూ డా ఏబీసీడీ వర్గీకరణ చేయాలని కోరారు. బీసీ సర్వే సంపూర్ణం గా పూర్తయిన తర్వాత కులాల వారీగా పూర్తి వివరాలు, ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితిపై స మగ్ర సమాచారం ప్రజల ముందు ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నోముల వెంకటేశ్వర్లు, నాయకులు నోముల శ్రీనివాస్, నోముల ఆంజనేయులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం


నిడమనూరు ప్రాథమిక పాఠశాల స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నిడమనూరు, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం గురువారం నిర్వహించుకున్నారు. విద్యార్థులే ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులుగా వ్యవహరించి అలరించారు. పిల్లలకు పాఠాలు బోధించారు. వివిధ పాత్రలతో ప్రతిభ చాటుకున్న విద్యార్థులను పలువురు అభినందించి వారికి బహుమతులు అంది ంచారు. ఈ సందర్భంగా ఎంఈవో లావూరి వెం కన్న మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గౌతమ్, పాఠశాల హెడ్మాస్టర్ చంద్రకళ, కర్నాటి శ్రీనుకుమార్, కోడి స్వాతి, ఝాన్సీ, పూర్ణిమ, ఏ.స్వాతి పాల్గొన్నారు.


మాడ్గులపల్లి : ఇందుగుల ప్రాథమిక పాఠశాలలో..

● మాడ్గులపల్లి : మండలంలోని ఇందుగుల ప్రాథ మిక పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె.భిక్షం మాట్లాడుతూ విద్యార్థులు కలెక్టర్‌గా, అధికారులుగా, ఉపాధ్యాయులుగా చక్కగా తమ పాత్రలు పోషించారన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో ఆరు గొర్రెలు మృతి

పెద్దవూర, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): మండ లంలోని బాసోనిబావితండాలో కుక్కలదాడిలో ఆరు గొర్రెలు మృతి చెందాయి. బుధవారం రాత్రి మంద ఉ న్న కొట్టంలోకి వెళ్లిన కుక్కల గుంపు దాడిలో ఆరు గొర్రెలు మృతిచెందగా మరో ఆరు గొర్రెలకు గాయాలయ్యాయి. గొర్రెల యజమాని రమావత్ సీతారాం రూ. లక్ష నష్టం వాటిల్లిందని తెలిపారు. మృతిచెందిన గొర్రెలను వెటర్నరీ డాక్టర్ చంద్రబాబు పరిశీలించారు.

దయానందాశ్రమంలో యోగా సాధన

మిర్యాలగూడ టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మహర్షి దయానంద ఆశ్రమంలో మౌన యోగా సాధన శిబిరం నిర్వహిచనున్నట్లు ఆర్యసమాజ మాతాజీ గుంటూరు పద్మావతి తెలిపారు. వేద విదుషిమణి శ్రీ జ్యోతి మాతాజీ ఆధ్వర్యంలో నేటి నుంచి ఆది వారం వరకు నిర్వహించే మౌన యోగా సాధన శిబిరానికి సభ్యులు తరలిరావాలని కోరారు. మౌన యోగా సాధనతో మానసిక ప్రశాంతత, సంపూర్ణారోగ్యం సిద్దిస్తుందన్నా రు. యోగా సాధనకు వచ్చే సభ్యులకు ఆశ్ర మంలో భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

క్షయ వ్యాధిపై అవగాహన ఉండాలి

కేతేపల్లి, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): క్షయ వ్యాధిపై ఆశాలు, క్షేత్రస్థాయి వైద్య సి బ్బంది అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి కొండ్ర అర్చన సూచించారు. కేతేపల్లి పీహెచ్‌సీలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆశా కార్యకర్త లు, క్షేత్ర స్థాయి వైద్య సిబ్బందికి క్షయ వ్యాధిని గుర్తించే సీవై పరీక్షల గురించి వివరించారు. అనంతరం వారికి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్చ న మాట్లాడుతూ గ్రామాల్లో క్షయ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి వ్యాధి నివారణ కు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించాలని అన్నారు. కార్యక్రమంలో ఆసుప త్రి రెండో వైద్యురాలు దివ్య, నకిరేకల్ టీబీ యూనిట్ అధికారి రామకృష్ణ, హెల్త్ సూపర్‌వైజర్లు మేరి, వెంకన్న, రోజారమణి, ఫార్మసిస్టు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల చోరీతో రైతుల ఇబ్బందులు

● ఎండిపోతున్న పంటలు
● ఆందోళనలో అన్నదాతలు

పెద్దఅడిశర్లపల్లి (ఆంధ్రజ్యోతి): పొలాల్లో రైతులు ఏర్పాటు చేసుకుంటున్న ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురవుతుండటంతో రైతులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. పొలాల్లో చోరుల దురాగతాలతో ఆర్థికంగా నష్టపోతున్నారు. అష్టకష్టాలు పడి ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకుంటే వాటిలోని రాగి తీగను దుండగు లు దొంగిలించుకుపోతున్నారు. దీంతో బోర్లు పనిచేయక పంటలన్నీ నిలువునా ఎండిపోతున్నాయి. మండలంలో వరుసగా జరుగుతున్న ఈ సంఘటనలు అన్నదాతలను కలవరానికి గురి చేస్తున్నాయి. దీంతో రైతులు బెంబేలె త్తుతున్నారు. గత నెలలో వరుసగా వారం విడిచి వారం వరుసగా వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలకు గురయ్యాయి. దీంతో విద్యుత్ సరఫరా లేక బోర్లు పనిచేయక పొలాలన్నీ ఎండిపోతున్నాయి. పీఏపల్లి మండలంలోని అంగడిపేట విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో గత నెల పది రోజుల్లో ఐదు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు చోరీకి గురవ్వడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ నెల 8వ తేదీన తిరుమలగిరి గ్రామానికి చెందిన బోయ వరదారెడ్డి పొలంలో ట్రాన్స్‌ఫార్మర్ పగు లగొట్టి కాపర్ వైరు, ఆయిల్ ఎత్తుకెళ్లారు. దీంతో రైతు వి ద్యుత్ అధికారులకు సమాచారం అందించడంతో విద్యుత్‌శాఖ ఏఈ కావ్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

రెండు నెలలు నీళ్లు లేనట్టే..

ట్రాన్స్‌ఫార్మర్ చోరీ అన్నదాతల పాలిట శరాఘాతమవుతోంది. ఒక్కటి చోరీ జరిగితే ముగ్గురు, నలుగురు రైతులు రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడింది. బోర్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పంటలను కాపాడుకోలేకపోతున్నారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలంటే కనీసం రెండు నెలలు పడుతోందని, ఆలోగా పంటలు ఎండిపోతున్నాయని అన్నదాతలు వాపోతున్నారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మంజూరుకు విద్యుత్‌శాఖ ఎస్ఈ ఆమోదం కావాలి. కొత్తది ఏర్పాటు చేసే సమయంలో సిబ్బందికి చేయి తడపాల్సి వస్తోందని, దీంతో తమకు మరింత భారంగా మారుతున్నాయని వారంటున్నారు.

పట్టించుకోని విద్యుత్ సిబ్బంది

విద్యుత్ సరఫరా ఉన్న సమయంలోనే దొంగలు నైపుణ్యంతో విద్యుత్ తీగలను కత్తిరించి ట్రాన్స్‌ఫార్మర్‌ను పగలగొట్టి అందులోని రాగి తీగను అపహరిస్తున్నారు. తరుచూ ఇలాంటి ఈ సంఘటనలు జరుగుతున్నా విద్యుత్ సిబ్బంది మొద్దునిద్ర నటిస్తున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా కేసులు ఆలస్యంగా నమోదు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసిన తర్వాత మాత్రమే విద్యుత్ సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తున్నారు.

బత్తాయి, వరిపంట నష్టపోతున్నా



మా పొలంలో ఏర్పాటు చేసుకున్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఈ నెల 8వ తేదీన పగులగొట్టి అందులోని రాగి తీగను చోరీ చేశారు. దీంతో డీప్ బోరు పనిచేయక ఐదు రోజులుగా నీటి సరఫరా కావడం లేదు. దీంతో బత్తాయి, వరిపంట ఎండిపోతోంది. చోరీకి గురైన రోజే విద్యుత్ శాఖ, పోలీసులకు ఫిర్యాదు చేసినా నేటికీ ట్రాన్స్‌ఫార్మర్ రాలేదు.

● బోయ వరదరెడ్డి, తిరుమలగిరి